News Daily

ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :35 | ఖమ్మం | మంగళవారం, మార్చి 25, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఎల్ఆర్ఎస్ గడువు పొడగించం..
# త్వరలో భూ వ్యాల్యూ పెంపు



- తెలంగాణలో పెరగనున్న రిజిస్ట్రేషన్ ఛార్జీలు
- ఇప్పటికైతే గడువు పెంచే యోచన లేదన్న మంత్రి
- ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్పందన కనిపిస్తోందన్న మంత్రి
- భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని వెల్లడి

ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులే టి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు 2025, మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకు న్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపా రు. ఇప్పటికైతే ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు 100 శాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఎల్ఆర్ఎస్?కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. సోమవారం (మార్చి 24) మీడియా ప్రతినిధులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. త్వరలో భూ వ్యాల్యూ పెంచబోతున్నామని తెలిపారు.

వివరాలు 2లో..



- ఈ విడతలో నలుగురికి అవకాశం?
- శ్రీహరి ముదిరాజ్, రాజగోపాల్‌రెడ్డి, వివేక్, సుదర్శన్‌రెడ్డి పేర్ల పరిశీలన!
- ఆరు పదవులను భర్తీ చేస్తే ఎస్టీ, మైనార్టీలకు చోటు

# మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా

**హైదరాబాద్:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. ప్రస్తుత విస్తరణలో నలుగురికి అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. వీటితోపాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను సైతం భర్తీ చేయనున్నారు. సోమవారం సా యంత్రం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కు మార్‌గౌడ్‌లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జు న ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపా ల్‌లతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సైతం ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి అవకాశం కల్పించాలన్న విషయాలతోపాటు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'భారత్ సంవిధాన్ అంతర్జాతీయ సద స్సు'పైనా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసిం ది. భారత సంవిధాన్ సమావేశాలకు సుమా రు 80 దేశాల నుంచి ప్రతినిధులు హాజర వుతారని భావిస్తున్నారు. అయితే, ప్రస్తుత భేటీలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపైనే ఎక్కువగా చర్చించినట్లు సమాచారం. ఆరుగురికి

వివరాలు 2లో..

తెలంగాణకు సంబంధించిన అన్ని విషయాలపై పార్టీ పెద్దలు సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలను రాహుల్‌గాంధీ తెలుసుకున్నారు. వాటితో ఎందరు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ విద్యార్థులకు లాభం జరుగుతుందని, ఎన్ని లక్షల మందికి ప్రవేశం లభిస్తుందని అడిగారు. వీటితోపాటు క్యాబినెట్ కూర్పు, పీసీసీ కార్యవర్గం ఏర్పాటు, వివిధ కార్పొరేషన్ పదవుల భర్తీపైనా చర్చ జరిగింది. మహేశ్‌కుమార్‌గౌడ్

## కాంగ్రెస్ సర్కారుకు జగదీశ్ రెడ్డి
# మాస్ వార్నింగ్

- మందబలంతో అసెంబ్లీని నడుపుతామంటే కుదరదన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే
- పద్ధతీ పాడు లేకుండా సభ నడిపిస్తున్నారని మండిపడ్డ మాజీ మంత్రి
- తన సస్పెన్షన్ కు సంబంధించి బులెటిన్ ఇవ్వాలని డిమాండ్

వివరాలు 2లో..



## ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు...
# రేవంత్ కీలక ఆదేశాలు

- సహాయక చర్యల పర్యవేక్షణకు సీనియర్ ఐఏఎస్ ను నియమించాలన్న రేవంత్
- సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని ఆదేశం
- నిపుణుల సలహాలతో ముందుకు వెళ్లాలని సూచన

వివరాలు 2లో..



## తమిళనాడులోకి
# జనసేన ఎంట్రీ..
## పవన్ సంచలనం!

- తమిళనాడులోకి జనసేన ఎంట్రీపై... పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
- ప్రజలు కోరుకుంటే తమిళనాడులోకి జనసేన అడుగుపెడుతుందన్న పవన్
- సినీ నటులు రాజకీయాల్లో గెలవడం అంత ఈజీ కాదని వ్యాఖ్య
- విజయ్, పళనిస్వామి కెమిస్ట్రీ వర్కౌట్ అవుతుందో? లేదో? చెప్పలేనన్న పవన్

వివరాలు 2లో..



## రూ.5,258.68 కోట్లతో
# టీటీడీ వార్షిక బడ్జెట్...

- హుండీ ద్వారా రూ.1,729 కోట్ల ఆదాయ అంచనా
- ఉద్యోగుల జీతభత్యాలకు రూ.1,773.75 కోట్లు
- స్విమ్స్ ఆసుపత్రికి రూ.120 కోట్లు కేటాయింపు
- హిందూ ధర్మ ప్రచారానికి రూ.121.5 కోట్లు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) 2025–26 సంవత్సరానికి గాను రూ.5,258.68 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ఆదేశాల మేరకు అధికారులు వ్యయాలను క్రమబద్ధీకరించి, భక్తులకు మరింత మేలు జరిగేలా, హిందూ ధర్మ వ్యాప్తికి తోడ్పడేలా ఈ బడ్జెట్‌ను రూపొందించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే

వివరాలు 2లో..



## బాధ్యత గల పౌరురాలిగా ఇక అలాంటి పనులు చేయను



- బెట్టింగ్ యాప్ లు ప్రమోట్ చేసిన కేసులో విచారణకు హాజరైన శ్యామల
- ఇకపై బెట్టింగ్ లు ప్రమోట్ చేయనని వ్యాఖ్య
- విచారణకు పూర్తిగా సహకరిస్తానన్న శ్యామల

వివరాలు 2లో..

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- మే 1తో ముగియనున్న ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం
- ఈ నేపథ్యంలో తాజాగా షెడ్యూల్‌ను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- మార్చి 28న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- ఏప్రిల్ 4 నామినేషన్లు దాఖలుకు ఆఖరి గడువు
- ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఎన్నికల ఫలితాలు




వివరాలు 2లో..

## రూ.4 వేల కోట్లు దేశం దాటించేశారు

- రూ.2 వేల కోట్లను దుబాయి తరలించిన సునీల్‌రెడ్డి
- ఏపీతో పోలిస్తే ఢిల్లీ మద్యం స్కాం నీటిబొట్టంతే
- ఐదేళ్లలో రూ.18 వేల కోట్ల దుర్వినియోగం
- ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణంపై ఈడీ దర్యాప్తు చేయాలి
- లోక్‌సభలో తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్

వివరాలు 2లో..



ఆంధ్రప్రదేశ్‌లో వైకాపా ప్రభుత్వంలో మద్యం వ్యా పారంలో ఢిల్లీని మించిన కుంభకోణం జరిగిందని తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవ రాయలు ఆరోపించారు. ఏపీ కుంభకోణంతో పోల్చితే ఢిల్లీ స్కాం నీటిబొట్టంతే అని వ్యాఖ్యానించారు. ఐదేళ్లలో రాష్ట్రంలో రూ. 99 వేల కోట్ల మద్యం వ్యాపారం

# గజ్వేల్‌కు, కేసీఆర్‌కు మధ్య తల్లి పిల్లల బంధం

- ⌘ రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం
- ప్రధాన మంత్రిని గజ్వేల్‌కు తీసుకు వచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్న హరీశ్ రావు
- కేసీఆర్ హయాంలో ధాన్యలక్ష్మి తాండవం చేసిందన్న మాజీ మంత్రి
- కాంగ్రెస్ పాలనలో ధనలక్ష్మి మాయమవుతోందని వ్యాఖ్య

వివరాలు 2లో..






# మిస్ వరల్డ్ పోటీలు..

## హైదరాబాద్‌కు 140 దేశాల అందాల భామలు..
## మొత్తం ఖర్చు రూ.54 కోట్లు

వివరాలు 2లో..

# మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా

- మొదటి పేజి తరువాయి

చోటు కల్పించడానికి అవకాశం ఉండగా, ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేసి... రెండు ఖాళీలను మరోసారి భర్తీ చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గతంలో కోర్ కమిటీతో జరిగిన చర్చల్లోనే నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినందున, ప్రస్తుత సమావేశంలో ఆయా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొన్నట్లు తెలిసింది.

**గత హామీలు... సామాజిక సమీకరణాలు**

విస్తరించనున్న మంత్రి పదవులకు నేతలను ఎంపిక చేసే అంశంపై.... ఎన్నికల సమయంలో పార్టీలో చేరికలప్పుడు ఇచ్చిన హామీలు, సామాజిక సమీకరణాలు, ప్రస్తుతం ఉన్న జిల్లాల ప్రాతినిధ్యం వంటి అంశాలపై రాష్ట్ర ముఖ్యనేతలందరి అభిప్రాయాలను తీసుకుని లోతుగా చర్చించినట్లు తెలిసింది. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దాంతో ఆయనకు తాజా విస్తరణలో అవకాశం కల్పించాలనే విషయమై చర్చ జరిగినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నందున మళ్లీ రాజగోపాల్‌రెడ్డికి అవకాశం కల్పించడంపై గతంలోనూ విస్తృతంగా చర్చ జరిగింది. తిరిగి పార్టీలో చేరేటప్పుడు ఇచ్చిన హామీ మేరకు ఆయనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానం సూచించినట్లు తెలుస్తోంది.

చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ పేరును సైతం పరిగణనలోకి తీసుకొన్నట్లు సమాచారం. ఈయనకు కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లు తెలిసింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పేరును కూడా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేరు. ఈయనకు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరినట్లు సమాచారం. ఒకవేళ క్యాబినెట్‌లో ఆరు ఖాళీలను భర్తీ చేస్తే ఎస్టీ, మైనార్టీవర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఐలయ్య, ఆది శ్రీనివాస్, బాలూనాయక్, మురళీనాయక్, రాంచంద్రునాయక్, ప్రేమ్‌సాగర్‌రావు తదితరుల పేర్లపైన కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ఉప సభాపతిగా లంబాడా వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు అవకాశం కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చీఫ్ విప్ పదవికి ఆదిశ్రీనివాస్‌కు అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం... కోర్ కమిటీతో చర్చించి తీసుకొన్న నిర్ణయాలు అధికారికంగా వెల్లడి కాకపోయినా, త్వరలో కొత్తవారితో ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

**పీసీసీ కూర్పుపైనా చర్చ: మహేశ్‌కుమార్‌గౌడ్**

తమ పార్టీ పెద్దలతో తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చ జరిగినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. సోమవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో గంటకుపైగా చర్చించిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ అంశం ఏడాదికిపైగా సాగడానికి కారణమేంటని, ఏకాభిప్రాయం కుదరలేదా... అన్న విలేకర్ల ప్రశ్నలకు బదులిస్తూ "వారు అన్ని విషయాలపై లోతుగా సమాచారం తీసుకున్నారు. త్వరలో అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని ఆశిస్తున్నాం" అని అన్నారు. ఉగాదిలోపు ఏమైనా నిర్ణయాలు ఉండే అవకాశముందా, మరో సమావేశమైనా ఉంటుందా, ఇదే చివరిదా అన్న ప్రశ్నలకు బదులిస్తూ... "అన్ని విషయాలపైనా చర్చించారు. మా నుంచి సమగ్ర సమాచారం తీసుకున్నారు. తుది నిర్ణయం ఏఐసీసీ తీసుకుంటుంది" అని మహేశ్‌కుమార్‌గౌడ్ ముగించారు. అయితే, సమావేశంలో మంత్రివర్గ విస్తరణపైనే తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలో ప్రకటన వెలువడచ్చని సమాచారం.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడగించం..

- మొదటి పేజి తరువాయి

త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ సర్వేయర్?ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్?లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్?లు ఉన్నారని వీరికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు.

**సాదాబైనామాల కొత్త దరఖాస్తుల స్వీకరించం:**

సాదా బైనామాలపై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు.

పాత దరఖాస్తు లలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం రిజక్ట్ చేసిందని.. దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవ చ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో ఏ సమస్య లేదు:**

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి క్లారిటీ ఇచ్చారు. నాకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో నాకు విభేదాలు లేవని వివరణ ఇచ్చారు. నేను ఏ వ్యక్తి పట్ల భేదం చూపించ కుండా జన్యున్? పని చేశానని తెలిపారు. ఎమ్మెల్యే అనిరుధ్ చెబుతున్న అభిమన్యు రెడ్డి అనే వ్యక్తి ఎవరో నాకు తెల్వదని క్లారిటీ ఇచ్చారు.

# గజ్వేల్‌కు, కేసీఆర్‌కు మధ్య తల్లి పిల్లల బంధం

సిద్దిపేట: సీఎం రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సోమవారం (మార్చి 24) గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్?ను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దింది కేసీఆర్. గతంలో గజ్వేల్ అంటే కక్షలు, కుట్రలు, పోలీస్ కేసులు, ఉండేవి. కేసీఆర్ వచ్చాక ప్రేమగా మారింది. దేశ ప్రధానిని గజ్వేల్?కు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్?ది" అని అన్నారు. తెలంగాణలోని మిగతా పట్టణాలకు ధీటుగా కేసీఆర్ గజ్వేల్?ను అభివృద్ధి చేశారన్నారు. గతంలో నీళ్ళకోసం తిప్పలు పడ్డ గజ్వేల్‌లో ఇప్పుడు నీటి కొరత లేకుండా చేసింది కేసీఆర్ అని అన్నారు. మిషన్ భగీరథ నీటిని మొట్టమొదట గజ్వేల్‌కు అందించారని.. ప్రతి ఇంట్లో అక్కాచెల్లెళ్లను మిషన్ భగీరథ నీటి ద్వారా కేసీఆర్ పలకరిస్తున్నాడని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక మిషన్ భగీరథ నీటిలో కొరత పెట్టారని విమర్శించారు. కేసీఆర్ కొండపోచమ్మ, మల్లన్న సాగర్‌ల ద్వారా సాగుకు నీరందించడంతో గజ్వేల్‌లో ధనలక్ష్మి గలలాడింది. రేవంత్ రెడ్డి పాలన వల్ల గజ్వేల్ నుంచి ధనలక్ష్మి పారిపోతుందని ఎద్దేవా చేశారు. రైల్ అనేది గజ్వేల్ ప్రజలకు ఒక కళ.. గజ్వేల్?కు రైల్ తీసుకొచ్చి కేసీఆర్ ప్రజల కలను సాకారం చేశారని అన్నారు. గజ్వేల్?కు, కేసీఆర్?కు మధ్య తల్లి పిల్లల బంధమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.181 కోట్ల అభివృద్ధి నిధులు రద్దు చేసి గజ్వేల్?కు అన్యాయం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ గర్జిస్తే మల్లన్న సాగర్ నీళు ృ విడుదల చేశారన్నారు. 15 నెలల కాలంలో గజ్వేల్?కు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. గజ్వేల్?పై సీఎం రేవంత్?కు సవతి తల్లి ప్రేమ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులకు అన్యాయం చేశామని అన్నారు. మరీ ఇప్పుడు రాష్ట్రంలో మీ ప్రభుత్వమే ఉంది. వారిని ఆదుకోండని అన్నారు. రేవంత్ రెడ్డి ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.

# తమిళనాడులోకి జనసేన ఎంట్రీ..

జనసేన పార్టీ విస్తరణపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోరిక మేరకు జరగాలని ఉంటే... తమిళనాడులో జనసేన కచ్చితంగా అడుగు పెడుతుందని ఆయన అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మంచి వ్యక్తి అని... ప్రత్యర్థులపై పగ తీర్చుకోవాలనే ఉద్దేశం లేని ఆయన ఉదార వైఖరిని అభినందించాల్సిందేనని చెప్పారు. పార్టీ పెట్టడం ముఖ్యం కాదని... దాన్ని నిలబెట్టుకోవడమే ప్రధానమని అన్నారు. రాజకీయాల్లో ఎంతో ఓపిక అవసరమని చెప్పారు.

సినీ నటులు రాజకీయాల్లో గెలవడం అంత ఈజీ కాదని అన్నారు. ఆ ఘనత కేవలం ఎన్టీఆర్ కు మాత్రమే సాధ్యమయిందని చెప్పారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అద్భుతమని కితాబునిచ్చారు. తమిళనాడులో అన్నాదురై, ఎంజీఆర్ ను తాను ఆదర్శంగా తీసుకుంటానని తెలిపారు. ఎన్టీఆర్, ఎంజీఆర్ లకు వచ్చిన అవకాశం మరెవరికీ రాలేదని చెప్పారు. మనం ఎంత పాప్యులర్, మన వద్ద ఎంత డబ్బు ఉందనేది ముఖ్యం కాదని... మన ఐడియాలజీ ప్రజల్లోకిద

ఎంతవరకు వెళ్లిందనేదే ముఖ్యమని అన్నారు.రాజకీయరంగం అత్యంత కఠినమైనదని... ఇక్కడ అందరూ శత్రువులేనని పవన్ చెప్పారు. రాజకీయాల వల్ల వ్యక్తిగత జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు. తమిళనాడులో విజయ్, పళనిస్వామి కెమిస్ట్రీ వర్కౌట్ అవుతుందో? లేదో? తాను చెప్పలేనని అన్నారు. ఇరువైపులా ఓట్ల షేరింగ్ జరుగుతుందా? అనేది కూడా అనుమానమేనని చెప్పారు. ఏపీలో టీడీపీ, జనసేన మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయిందని అన్నారు. తమిళనాడులో టీవీకే, ఏఐఏడీఎంకే పార్టీ కార్యకర్తల మధ్య సమన్వయం కుదురుతుందో? లేదో? చెప్పలేమని అన్నారు.

# రూ.4 వేల కోట్లు దేశం దాటించేశారు

- మొదటి పేజి తరువాయి

జరిగితే అందులో రూ.18 వేల కోట్లు దుర్వినియోగమయ్యాయని పేర్కొన్నారు.

ఇవికాకుండా మరో రూ.4 వేల కోట్లను బినామీల పేరుమీద దుబాయ్, ఆఫ్రికాలకు తరలించినట్లు ఆరోపించారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఓ మౌలిక వసతుల కంపెనీ పేరుతో ఎన్.సునీల్‌రెడ్డి అనే వ్యక్తి రూ.2 వేల కోట్లు దుబాయికి తరలించారని ధ్వజమెత్తారు. ఈ లావాదేవీలపై ఈడీ దర్యాప్తు జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన సోమవారం లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుపై జరిగిన చర్చలో మాట్లాడారు.

**అశాస్త్రీయ విభజన.. ఆర్థిక అవకతవకలు**

'ఆంధ్రప్రదేశ్‌ను అశాస్త్రీయంగా విభజించారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రూ.16 వేల కోట్ల రెవెన్యూ లోటు ఉంది. 2014-24 మధ్య కాలంలో జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 17% నుంచి 14.4%కి తగ్గిపోతే.. ఏపీలో మాత్రం 24% నుంచి 35%కి పెరిగింది. అంటే రాష్ట్రం వ్యవసాయంపై ఆధారపడటం పెరిగిపోయింది. ఇదే సమయంలో సేవా రంగం వాటా 51% నుంచి 41%కి పడిపోయింది. అందువల్ల కేంద్రం రాష్ట్రం అడుగుతున్న రెవెన్యూ లోటు భర్తీ చేయాలి. అశాస్త్రీయంగా జరిగిన రాష్ట్ర విభజనే కాకుండా గత ఐదేళ్ల ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అవకతవకలు కూడా రాష్ట్ర ఇబ్బందులకు కారణం' అని పేర్కొన్నారు.

**బాహుబలి, పుష్పను మించి వసూళ్లు**

'బాహుబలి, ఆర్ఆర్ఆర్, పుష్ప సినిమాలు రూ.1700 కోట్ల నుంచి రూ.2 వేల కోట్ల వరకు వసూలు చేశాయి. ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లలో మద్యం పేరిట అంతకు మించి వసూళ్లు జరిగాయి. ఈ కుంభకోణం పరిణామాలు పార్లమెంటులోనూ కనిపించాయి. దీనివల్లే రాజ్యసభలో ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉండగానే ఒక ఎంపీ రాజీనామా చేసి, రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించారు. సినిమాలకు ప్రీ ప్రొడక్షన్, ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ ఉంటుంది. ఏపీ మద్యం కుంభకోణంలోనూ అదే శైలి కొనసాగింది. మేం అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని గత పాలకులు ప్రీ పొడక్షన్ స్థాయిలో ప్రచారం చేశారు. నిషేధించకపోతే సాధారణ ప్రజలు తాగలేనంతగా మద్యం ధరలు పెంచుతామన్నారు. చౌకధరలకు మద్యం అమ్మాలని ఒత్తిడి తెచ్చి

అంతర్జాతీయ బ్రాండ్లన్నింటినీ వెళ్లగొట్టారు.రాష్ట్రంలోని 22 డిస్టిలరీలను చేజిక్కించుకోవడంతోపాటు 26 కొత్త కంపెనీలను ప్రారంభించారు. వాటిలో ప్రెసిడెంట్ మెడల్, హెచ్‌టీ గోల్డ్‌విస్కీ, ఎనీటైం గోల్డ్.. ఇలా రకరకాల బ్రాండ్లతో మద్యం తయారుచేయించారు. ఈ బ్రాండ్లను ఏపీఎస్‌బీసీఎల్ కొని, ప్రభుత్వ దుకాణాల్లో నగదు లావాదేవీల ద్వారా విక్రయించింది. 2019-24 మధ్య కాలంలో రిటైల్ దుకాణాల ద్వారా అమ్మిన మొత్తం రూ.99 వేల కోట్లలో కేవలం రూ.690 కోట్లు మాత్రమే నగదు రహిత లావాదేవీలు జరిగాయి. దేశంలో డిజిటల్ లావాదేవీలు ఆ అయిదేళ్లలో రూ.లక్ష కోట్ల నుంచి రూ.200 లక్షల కోట్లకు పెరిగితే ఆంధ్రప్రదేశ్ మద్యం అమ్మకాల్లో మాత్రం అది రివర్స్‌లో జరిగింది. ఇందులో దాదాపు రూ.18 వేల కోట్ల దుర్వినియోగం జరిగింది. ఇదంతా ఆంధ్రప్రదేశ్ ప్రజల సొమ్మే' అని శ్రీకృష్ణదేవరాయలు వివరించారు.

## బాధ్యత గల పౌరురాలిగా ఇక అలాంటి పనులు చేయను

ఆన్ లైన్ బెట్టింగ్ ను ప్రమోట్ చేశారనే కేసులో వైసీపీ నాయకురాలు, యాంకర్ శ్యామల పోలీసు విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో శ్యామలను పోలీసులు దాదాపు రెండున్నర గంటలకు పైగా విచారించారు. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో శ్యామల మాట్లాడుతూ... బెట్టింగ్ ను ఇకపై ప్రమోట్ చేయనని చెప్పారు. బాధ్యతగల పౌరురాలిగా ఇలాంటి వాటికి దూరంగా ఉంటానని చెప్పారు. బెట్టింగ్ యాప్స్ ద్వారా ప్రాణాలు కోల్పోయిన వారి లోటును ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు. బెట్టింగ్ లకు పాల్పడటం, బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయడం తప్పేనని శ్యామల చెప్పారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని... విచారణకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున... మాట్లాడటం సరికాదని చెప్పారు.

## ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు... రేవంత్ కీలక ఆదేశాలు

ఎస్ఎల్బీసీ టన్నెల్ లో సహాయక చర్యలు చేపట్టి నెల రోజులు దాటినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. ఇప్పటి వరకు ఒక మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. ఈ క్రమంలో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. సహాయక చర్యలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని చెప్పారు. సహాయక చర్యలకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులను త్వరగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా సహాయక చర్యలను నిపుణుల సలహాలతో ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు తాజాగా షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం మార్చి 28న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ 4 నామినేషన్లు దాఖలుకు ఆఖరి గడువు. 7న దాఖలైన నామినేషన్లను పరిశీలించను న్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి.

## కాంగ్రెస్ సర్కారుకు జగదీశ్ రెడ్డి మాస్ వార్నింగ్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలను మందబలంతో నడుపుతామంటే కుదరదని ఆయన హెచ్చరించారు. తనను సభ నుంచి సస్పెండ్ చేశామని చెబుతున్న స్పీకర్.. దీనికి సంబంధించి బులెటిన్ ఎందుకు విడుదల చేయడంలేదని ప్రశ్నించారు. బులెటిన్ ఇవ్వకుండా సస్పెండ్ చేశాం సభకు రావద్దని అనడం ఏంటని నిలదీశారు. ఏ కారణంతో తనను సస్పెండ్ చేశారో వివరిస్తూ బులెటిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.'ఓ పద్ధతీ పాడూ లేకుండా సభను నడిపిస్తున్నారు. ఇష్టారాజ్యంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా జరిపిస్తున్నారు. నన్ను సస్పెండ్ చేశామంటున్నారు కానీ కారణం చెప్పడంలేదు, బులెటిన్ ఇవ్వలేదు. మరి నన్నెలా అడ్డుకుంటారు? సస్పెన్షన్ కు సరైన కారణంలేదు కాబట్టి బులెటిన్ ఇవ్వలేదు. ఇస్తే నేను ఎక్కడ కోర్టుకు వెళతానోనని భయపడుతున్నారు' అంటూ జగదీశ్ రెడ్డి ఆరోపించారు. అదేసమయంలో నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు, మంత్రులపై జగదీశ్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కారులో కేవలం గంట ప్రయాణానికి కూడా మంత్రులు హెలికాప్టర్ ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. జాన్ పహడ్ లో ఆదివారం జరిగిన ఓ దావత్ కు జానారెడ్డి హెలికాప్టర్ లో వచ్చారని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు.

## మిస్ వరల్డ్ పోటీలు.. హైదరాబాద్‌కు 140 దేశాల అందాల భామలు.. మొత్తం ఖర్చు రూ.54 కోట్లు

: అందమైన భాగ్యనగరం అందాల పోటీలకు వేదిక గా మార నుంది. 72వ మిస్?వరల్డ్ పో టీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. మే 7 నుంచి 31 దాకా హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. 25 రోజుల పాటు 22 ఈవెంట్లు నిర్వహించనున్నారు. ప్రపంచం నలు మూలల నుంచి 140 దేశాలకు చెందిన కంటెస్టెంట్లతో పాటు ఆయా దేశాలకు చెందిన ప్రముఖ క్రీడాకా రులు, పారిశ్రామికవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదులు, కళాకారులు.. ఇలా విభిన్న రంగాలకు చెందినవారు తరలిరానున్నారు. ఈ బిగ్?ఈవెంట్‌ను కవర్ చేసేందుకు మరో 3వేల మందికి పైగా దేశ, విదేశీ మీడియా ప్రతినిధులు హాజరుకానున్నారు. మే 6 నుంచే కంటెస్టెంట్స్ రాకతో హైదరాబాద్ సందడిగా మారనుంది. 10న గచ్చిబౌలిలో మిస్ వర్డల్ ఓపెనింగ్ సెర్మనీ, 31న మిస్ వరల్డ్ గ్రాండ్‌ఫినాలె జరగనుంది. మధ్యలో తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేసేలా వివిధ ప్రాంతాల్లో రకరకాల ఈవెంట్లు నిర్వహించనున్నారు. మే 10న తెలంగాణ జానపద, గిరిజన నృత్యాలతో గ్రాండ్‌గా ఓపెనింగ్ సెర్మనీ.. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచే కంటెస్టెంట్లకు తెలంగాణ ఆటపాటలతో గ్రాండ్ వెల్?కమ్. మే 12, 13న కంటెస్టెంట్ల స్పిరిచ్యువల్ టూర్, నాగార్జున సాగర్ బుద్ధవనం సందర్శనతో పాటు హైదరాబాద్ హెరిటేజ్ వాక్. మే 13న చౌమహల్లా ప్యాలెస్ విజిట్, మే 14న కాకతీయ హెరిటేజ్ ట్రిప్ వరంగల్, రామప్ప ఆలయ సందర్శన. మే 15న యాదగిరిగుట్ట ఆలయ దర్శనం.. అదేరోజు పోచంపల్లి హ్యాండ్ లూమ్ టూర్. మే 16న ఏఐజీ, అపోలో, యశోద హాస్పిటల్స్‌కు కంటెస్టెంట్ల మెడికల్ టూర్. మే 17న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫినాలే. తెలంగాణ వైపు ప్రపంచం దృష్టిని ఆకర్షించడం, హైదరాబాద్ ?బ్రాండ్ ఇమేజ్ పెంచడం, ఇక్కడి పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ పోటీలకు ఆతిథ్యం ఇస్తున్నది. మిస్?వరల్డ్?పోటీలకు మొత్తం రూ.54 కోట్లు ఖర్చవుతుంది. ఇందులో సగం అంటే రూ.27 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. మిగతా సగం ఈవెంట్ నిర్వాహకులు వెచ్చిస్తారు. ప్రభుత్వం ఇచ్చే రూ.27 కోట్లలో కేవలం రూ.5 కోట్లను మాత్రమే నేరుగా భరిస్తుంది. మిగిలిన రూ.22 కోట్లను స్పాన్సర్ల ద్వారా సమకూర్చుకునేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తుండటం గమనార్హం.

## రూ.5,258.68 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్...

- మొదటి పేజి తరువాయి

ఇది రూ.78.83 కోట్లు అధికం. కొంతమేర కేటాయింపులను తగ్గించారు. ఈ బడ్జెట్‌లో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అంచనా వేశారు. హుండీ కానుకల ద్వారా రూ.1,729 కోట్లు, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ద్వారా రూ.1,310 కోట్లు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.600 కోట్లు, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.310 కోట్లు, ఆర్జిత సేవల టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.130 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. గదులు, కళ్యాణమండపాల అద్దెల ద్వారా రూ.157 కోట్లు, తలనీలాల విక్రయం ద్వారా రూ.176.5 కోట్లు ఆదాయం సమకూరనుంది.

కేటాయింపుల విషయానికి వస్తే, ఉద్యోగుల జీతభత్యాల కోసం రూ.1,773.75 కోట్లు, ముడి సరుకుల కొనుగోలుకు రూ.768.5 కోట్లు, కార్పస్, బ్యాంక్ డిపాజిట్లకు రూ.800 కోట్లు కేటాయించారు. ఇంజనీరింగ్ పనుల కోసం రూ.350 కోట్లు, గరుడ వారధి పనులకు రూ.28 కోట్లు, స్విమ్స్ ఆసుపత్రికి రూ.120 కోట్లు కేటాయించారు. ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌కు రూ.80 కోట్లు, ఇతర సంస్థల గ్రాంట్లకు రూ.130 కోట్లు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రాజెక్టులు మరియు అనుబంధ ప్రాజెక్టులకు రూ.121.5 కోట్లు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం కింద రూ.50 కోట్లు, టీటీడీ విద్యాసంస్థలు, ఇతర యూనివర్సిటీల గ్రాంట్లకు రూ.189 కోట్లు కేటాయించారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం కోసం రూ.203 కోట్లు, నిఘా, భద్రతా విభాగానికి రూ.191 కోట్లు కేటాయించారు. టీటీడీ వైద్యశాలలకు రూ.41 కోట్లు, స్విమ్స్ గ్రాంట్స్ కు రూ.60 కోట్లు, బర్డ్, ప్రాణదాన ట్రస్ట్ లకు రూ.55 కోట్లు కేటాయించారు.

# నెమలి మాంసం విక్రయిస్తున్న పలువురిపై కేసు నమోదు



కోళ్ళ బ్లడ్ ఫ్లూ వచ్చిందనుకున్నారో ఏమో కానీ,కొందరు కేటుగాళ్లు ఏకంగా నెమలి మాంసంపై కన్నేశారు.అది కాస్తా ఆనోటా ఈనోటా పోలీసులకు చేరడంతో నిందితుల గుట్టు రట్టయింది. వివరాల్లోకి వెళితే... నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వేములపల్లి మండలంలో నెమలి మాంసం విక్రయిస్తున్నారని పక్కా సమాచారం అందడంతో పోలీసులు వేగంగా స్పందించి నెమలి మాంసంతో సహా నిందితున్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఘటన ఆదివారం కలకలం రేపింది.

జాతీయ పక్షి మాంసాన్ని కుప్పలుగా వేసి ప్లాస్టిక్ కవర్ లో వాటాలుగా చేసి అమ్ముతున్న వ్యక్తిని వేములపల్లి పోలీసులు అదుపులో తీసుకుని, కేసు నమోదు చేసుకుని,ఎన్ని రోజులుగా నెమలి మాంసాన్ని అమ్ముతున్నారు?ఎంతమందికి ఇందులో ప్రమేయం ఉందనే కోణంలో దర్యాప్తు మొదలుపెట్టారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం



**వేములపల్లి సికే న్యూస్(ప్రతినిధి) మార్చి 24:**వేములపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో సోమవారం పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సంఘంలో వివిధ ఎరువుల అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం మరియు ఖర్చులు గూర్చి వివరించారు అదేవిదంగ వేములపల్లి సహకార సంఘం ఎఫ్టీవో సంఘంగాను గుర్తించబడిందని దీని ద్వారా స్థానిక రైతులు సంఘంలో 750నుండి 1500 మంది రైతులు 1000 చొప్పున సభ్యత్వం తీసుకోవడం ద్వారా సంఘం అభివృద్ధి చెందడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి సభ్యులుగ ఉన్నటువంటి రైతుల అభివృద్ధి కొరకు మూడు కోట్ల వరకు రుణం పొందవచ్చని తద్వారా సభ్యులుగా ఉన్న రైతులు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్య కార్య నిర్వహణ అధికారి బోయినపల్లి రవీందర్రావు,ఉపాధ్యక్షురాలు వల్లపు దాసు పద్మ,డైరెక్టర్లు మాలి శంకర్ రెడ్డి,నారాయణ శ్రీలత,చిర్ర సాంబయ్య,బట్టు మాధవరెడ్డి, బానావత్ బాలునాయక్,మల్లికంటి పాపయ్య మరియు పలువురు రైతులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**మార్చ్ 24 ( సి కె న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా మాసాయిపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి స్టూడెంట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము: ఎస్,ఎస్,ఎస్సి 2003-2004 బ్యాచ్ జడ్,పి, హెచ్,ఎస్ మాసాయిపేట 23-03-2025 మధుర జ్ఞాపకాలను మరోసారి ఆత్మీయంగా పంచుకుందాం పలకరించుకుంటూ స్నేహమేరా శాశ్వతం స్నేహమేరా జీవితం,అనే ఆట పాటలతో,సంబరాలు ఉత్సాహంగా సంతోషంగా జరుపుకునేది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనేది ఒక పాఠశాల లేదా కళాశాలలో చదువుకున్న మాజీ విద్యార్థుల మధ్య ఏర్పడే బంధం వారి విద్యార్థి జీవితంలో ఏర్పడిన అనుభవాలు జ్ఞాపకాలు మరియు సంబంధాల ద్వారా బలపడుతుంది అనుబంధం పట్ల గౌరవం పెంపొందించడం వృత్తిపరమైన అభివృద్ధికి దోహదపడే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పెంపొందించడానికి పాఠశాలలు మరియు కళాశాలలు పూర్వ విద్యార్థుల కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించుకుంటూ వారు ఒకే పాఠశాలలో చదువుకున్నప్పుడు వారు చేసిన ప్రతి చిలిపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, మరోసారి అందరూ కలిసికట్టుగా కలుసుకొని వారి చేతు తీపి జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆత్మీయంగా పలకరించుకుంటూ మధురమైన జ్ఞాపకాలు మరోసారి పంచుకోవడం జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థురాలు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 24,** అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో ఉన్న జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ అన్ని గదులను కలెక్టర్ కలియ తిరిగారు. ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కి పలు సూచనలు అందించారు. వార్షిక పరీక్షలకు ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారు అనే వివరాలను, పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపునకు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకుండా నిశితంగా పరిశీలించాలని అన్నారు.ఎక్కడ కూడా కాపీయింగ్‌కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్‌కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని నిర్వాహకుల ను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు ముగిసేంత వరకు కూడా ఎంతో అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రశ్న పత్రాలను తప్పనిసరిగా తగిన పోలీసు బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు సంబంధించిన ఇలవేల్పులను వారి సాంప్రదాయ ప్రకారము ఏర్పాటు చేయాలి.



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 24,** పర్యాటకులకు కనువిందు చేసేలా ముస్తాబు చేస్తున్న ట్రైబల్ మ్యూజియంలో గిరిజనుల కల్చర్ తో పాటు పండగలు మరియు వారి యొక్క పూజా విధానం సంబంధించిన దేవత మూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.

సోమవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియ మును ఆయన సందర్శించి బాక్స్ క్రికెట్ సంబంధించిన నిర్మాణ పనులను మరియు ట్రైబల్ కు సంబంధించిన వివిధ ఆకృతులతో తయారు చేసే పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం లో గిరిజనుల కు సంబంధించిన ఇలవేల్పులను వారి సాంప్రదాయ ప్రకారము ఏర్పాటు చేసి వాటి యొక్క చరిత్ర మరియు పూజా విధానము సంబంధించిన చరిత్రను పర్యాటకులకు అర్థమయ్యే రీతిలో తెలుగుతో పాటు వివిధ భాషలలో తయారు చేయించడం జరుగుతుందని, కోయ, నాయక్ పోడ్, కొండరెడ్లు, గోర్ బంజారా (లంబాడ) తెగల దేవత మూర్తులను ప్రత్యేకంగా సాంప్రదాయ పద్ధతిలో ప్రతిష్టించామని అలాగే గిరిజనుల జంతువులను వేటాడే పద్ధతి మరియు వారి ఇండ్లలో పాతకాలపు పనులు చేసుకునే విధానమునకు సంబంధించిన పెయింటింగ్ చిత్రీకరణ పనులు జరుగుతున్నాయని అన్నారు. మ్యూజియమునకు సంబంధించిన పనులన్నీ చాలా వరకు పూర్తి చేశామని అన్ని పనులు చివరి దశకు వచ్చాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాసరావు, ఏ ఈ రవి, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, జేడియం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి మరియు సరస్వతి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం, అందజేత సంద్రుగు సతీష్.



**మార్చ్ 24 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్, గ్రామానికి చెందిన సప్తై కార్మికులు ఎర్ర రమేష్ మరణించిన విషయం తెలుసుకున్న సంద్రుగు సతీష్ వారి కుటుంబాని పరామర్శించి.దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు సంద్రుగు సతీష్ 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంద్రుగు శ్రీకాంత్ ,ఎర్ర యాదగిరి, పుర్ర ఆగం,ఎర్ర నాగులు,వెంకటేష్, సాయికుమార్ దశరథ,బక్కోల బాబు,బాలేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# 11 పాఠశాలలకు వంట పాత్రలు అందజేసిన ఎంఈఓ టి. రమ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 24,** పీఎం పోషన్, ఆక లిమిటెడ్ కార్పొరేషన్, ప్రభుత్వ రంగ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో భద్రాచలం మండలానికి 11 పాఠశాలల కు మధ్యాహ్న భోజన పథకానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల తో వంట పాత్రలు మండల విద్యాశాఖ అధికారి టి. రమ సోమవారం మండలం వనరుల కేంద్రం భద్రాచలం నందు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు వంట ఏజెన్సీ వారిని పిలిపించి అందజేశారు. ఈ వంట పాత్ర వివరాలు స్టాక్ రిజిస్టర్ నందు నమోదు చేసుకొని వినియోగించ వలసిందిగా మండల విద్యాశాఖ అధికారి సూచించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం డి ఎం ఏజెన్సీ వారు, సీ ఆర్ పి లు మరియు ఎం ఆర్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు లకు ఉచితంగానే ఇండ్ల స్థలం పంపిణీ చేయాలి.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 24,**జర్నలిస్టులకు ఉచితంగానే ఇండ్ల స్థలం పంపిణీ చేయాలని , జర్నలిజం వృత్తిలో నిత్యం ఆనేక ఓడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రజా సంక్షేమం కోసం , సమాజాన్ని మేల్కొలిపేలా వార్తలు రాస్తూ, చాలి చాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న జర్నలిస్టు లకు ఇండ్ల స్థలం కోసం కోట్ల రూపాయలు చెల్లించాలని చెప్పడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా అని ప్రశ్నించారు. సమాజ హితం కోసం పాటు పడుతున్న విలేకరులకు నగదు చెల్లించి స్థలం కొనుక్కోమని చెప్పడం దారుణమని ఇకనైనా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉచితంగా ఇండ్ల స్థలం తో పాటు ఇందిరమ్మ ఇంటిని సైతం మంజూరు చేయాలని, ఈ అంశంపై అసెంబ్లీ లో ప్రస్తావించేలా మా పార్టీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. జర్నలిస్టు ల శిబిరానికి హాజరై మద్దతు తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్, నాయకులు జెల్లరపు శ్రీనివాస్, చింతల చెర్వు శ్రీనివాస్, పాల్వంచ మనదల అధ్యక్షుడు రాపాక రమేష్, గుంపుల మహేష్, లక్ష్మీ దేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోతు గాంధీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని యువకుడిని వాళ్ళ కుటుంబానికి అప్పజెప్పిన ముదిగొండ వినయ్ కుమార్.



గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 24,**నెల్లిపాక కు చెందిన సుపరిచితుడు ఎక్కడ ఆపద ఉన్న అక్కడ నేనుంటానంటూ ఈ సమాజానికి నా వంతు చేయగలిగింది నేను చేస్తానంటూ మంచి స్వభావం కలిగిన ముదిగొండ వినయ్ కుమార్ లక్ష్మీపురం అటవీ ప్రాంతం గుండా ప్రయాణిస్తున్న సమయంలో ఒక మతిస్థిమితం లేని యువకుడు నడిచి వస్తుండగా అతన్ని ఆపి పలకరించి ఎక్కడ మీది అని అడగగా మాది తిరుమల నేను భద్రాచలం రామయ్య దర్శనానికి వచ్చి తప్పిపోయాను అని చెప్పగా నీ దగ్గర ఫోన్ ఏమైనా ఉందా అని అడిగి ఫోన్ తీసుకొని వాళ్ళ అమ్మగారికి ఫోన్ చేయడం జరిగింది . వాళ్ళ అమ్మగారు మరియు వాళ్ళ అన్నయ్య వీడియో కాల్ ద్వారా మాట్లాడి అతను మా తమ్ముడే నేను ఇప్పుడే బయలుదేరుతున్నాను అని చెప్పి బయలుదేరి తెల్లవారేసరికి భద్రాచలం చేరుకున్న వాళ్ళ బ్రదర్ ముని ప్రసాద్ వినాయక ఫోన్ చేసి భద్రాచలం నేను వచ్చాను అని చెప్పగా అక్కడ అంబేద్కర్ సెంటర్లో మా అన్న జీవి రామిరెడ్డి సిటీ స్టైల్ జిమ్ సెంటర్ ఉన్నది అక్కడ ఉండు నేను మీ తమ్ముడిని తీసుకొని వస్తానని చెప్పి తీసుకొని వచ్చి స్థానిక సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు వాళ్ల బ్రదర్ ను అప్పగించారు. మతిస్థిమితం లేని యువకుడి పేరు బద్రి ముని దిలీప్ కుమార్, తండ్రి పేరు ముని కుమార్, తల్లి పేరు, అమ్ములు రాణి, వాళ్ల బ్రదర్ పేరు ముని ప్రసాద్ వీళ్లు తిరుమల పైన డోర్ నెంబర్ 500 బాలాజీ నగర్ తిరుమలలో నివాసం ఉంటున్నారు కాగా వీరి షాప్ నెంబర్ కూడా పిఎసి 2 లో 3,4,11 షాపులు కూడా కలవని తెలిపారు. కాగా వినయ్ కుమార్ చేసిన మంచి పనికి స్థానిక ప్రజలందరూ కూడా ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముస్లిం సోదరులకు తోఫా అందించిన నవాబ్





**మార్చ్ 24 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ ప్రజలు రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ నవాబ్ జాని అన్నారు, గ్రామం లో ఉన్న 30 మంది పేద ముస్లిం మహిళలకు, చీరలను,రంజాన్ తోఫా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు అతి పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముందస్తుగా ముస్లిం లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబీ, నసిరొద్దీన్, అస్లాం,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల పెనాల్టీ నిబంధన రద్దు చేయాలి.

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జిఎం సివిల్ టీ సూర్యనారాయణకి వినతి పత్రం అందజేత .**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 24,**సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కు (విధులకు హాజరుకాని కాంటాక్ట్ కార్మికులకు) సింగరేణి యాజమాన్యం అమలు చేస్తున్న పెనాల్టీ నిబంధన రద్దు చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టియు ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో జిఎం సివిల్ టీ సూర్య నారాయణకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా వివిధ గనులు డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు అనారోగ్య కారణాలు మరో ఏ ఇతర కారణాలతో విధులకు హాజరు కాలేకపోతే కాంట్రాక్టర్ల ద్వారా సింగరేణి యాజమాన్యం షాట్ ఫాల్ పేరుతో పెనాల్టీ విధిస్తున్నారనీ తను విధులకు హాజరు కాలేక పోతే ఆరోజు వేతనం కోల్పోవడంతో పాటు కాంట్రాక్ట్ వర్కరే తిరిగి సింగరేణి యాజమాన్యానికి పెనాల్టీ రూపేణ గుట్టుచప్పుడు కాకుండా కాంట్రాక్టర్ ద్వారా ఒకరోజు వేతనాన్ని అలా ఎన్ని రోజులు విధులకు గైర్హాజరు అయితే చక్రవడ్డీ లాగా పెనాల్టీ పెరుగుతూ కొన్ని వేల రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులే తిరిగి యాజమాన్యానికి పెనాల్టీ చెల్లించాల్సిన అమానవీయ నిబంధన బాధాకరం పెనాల్టీ చెల్లించకపోతే డ్యూటీ ఉండదు చిరు జీత గాళ్లు యాజమాన్యానికి పెనాల్టీ చెల్లించడం ఇది ఎక్కడి న్యాయమో అర్థం కాని పరిస్థితనీ ఆయన వాపోయారు. కాంట్రాక్ట్ కార్మికుల పాలిట శాపంగా పరిణమించిన షార్ట్ ఫాల్ పేరా పెనాల్టీ నిబంధన లేదా షరతు టెండర్ షెడ్యూల్ నుంచి తొలగించాలని కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని కోరారు ఈ కార్యక్రమం లో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీ ఎం ఆర్ ఎఫ్, నిరుపేదలకు వరం

**కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు నవీన్**



**మార్చ్ 24 ( సీ కే న్యూస్) చేగుంట :**దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో సీ,ఎం,ఆర్,ఎఫ్ 60,000 చెక్ పంపిణీలి కార్యక్రమం
చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కామల్ల పెద్దోళ మల్లేష్ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంకన్నగారి సాయికుమార్ గౌడ్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ గ్రామ అద్యక్షులు మహంకాళి రమేష్, రాధ క్రిష్ణ, లడ్డు, సురేష్,రాజనర్సు, నారాయణ రెడీ సంతోష్ యాదవ్, రమేష్, సంతోష్ సంద్రుగు రాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

## పెట్రోల్ పంపులో ఉచిత సేవలు లేకపోత చర్యలు తప్పదు.....

- వనపర్తి జిల్లా ఐ హెచ్ ఆర్ సి ప్రెసిడెంట్ : తరుణ్
- పెట్రోల్ బంకులు ఉచిత సేవ గురించి తెలుసా......




**పెబ్బేరు మున్సిపాలిటీ మార్చి /24 ( సి కే న్యూస్)**పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని పెట్రోల్ బంకులోడీజిల్ పోయించుకున్న, లేకున్నా కొన్ని సేవలను ప్రజలు ఉచితంగా పొందవచ్చు.. అలాగే కష్టమర్లు పట్ల బంకు సిబ్బంది దురుసుగా ప్రవర్తించిన పెట్రోల్ లేదా డీజిల్ నాణ్యత లోపించిన.చమురు సంస్థలకు ఫిర్యాదు చేయవచ్చు అని వనపర్తి జిల్లా అంతర్జాతీయ మానవ హక్కుల సమితి అధ్యక్షులు తరుణ్ పేర్కొన్నారు. ఉచిత సేవలు 1) స్వచ్ఛమైన తాగునీరు ఉండాలి, 2) ఎయిర్ మిషన్ ఉండాలి,3) ఫిర్యాదు బాక్స్ ఉండాలి, 4)మరుగుదొడ్లు ఉండాలి. 5)వినియోగానికి అత్యవసరంలో మొబైల్ లేనప్పుడు వినియోగదారుడు మాట్లాడుకోవడానికి పెట్రోల్ బంకులో ఫోన్ అందుబాటులో ఉండాలి, ఈ ఉచిత సదుపాయాలు లేనప్పుడు అలాంటి సమయంలో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియదు కావున. ఫిర్యాది నెంబర్లు ఇండియన్ ఆయిల్ 1800233355, హెచ్పి 18002333555, భారత్ పెట్రోలియం, 1800224344 నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని ప్రజలకు తెలియజేయడం అయినది...


## సింగరేణి మహిళ కాంట్రాక్ట్ కార్మికుల మహిళా దినోత్సవ వేడుకలు.



- ముఖ్య అతిథులుగా పాల్గొన్న సింగరేణి సేవ ఇంచార్జ్ అధ్యక్షురాలు పద్మజా కోటిరెడ్డి.
- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.
- సీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మ ఫాతిమా రజాక్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 24,**కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ మహిళ కార్మికులకి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు సభలను ఆదివారం రుద్రంపూర్ క్లబ్ లో ఎంతో అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా 300 మంది ఈ ముగింపు సభలు పాల్గొని వారు ఆటలు పాటలు పాటల పోటీలు ఆనందంగా ఈ రోజంతా గడపడం జరిగింది తర్వాత ఈ యొక్క కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా సీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మ మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతలక్ష్మి ఇంచార్జ్ సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా అధ్యక్షురాలు పద్మజా కోటిరెడ్డి నేషనల్ హ్యూమన్ రైట్స్ మెంబెర్ అయేషా సుల్తానా ఫాతిమా రజాక్ ప్రముఖ లాయర్ మల్లెల ఉష రాణి అనిత పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించినారు. ఈ సందర్భంగా విచ్చేసినటువంటి అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధాన ఉత్సవాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ హక్కుల నిరక్షణ సంఘం వారు ముఖ్య అతిథులను శాలువగప్పి జ్ఞాపకను అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గూడలి యాకయ్య ట్రెజరర్ అనిల్ కుమార్ సెక్రెటరీ సాదిక్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వరదల సమ్మయ్య డ్రైవర్ల విభాగం ఇంచార్జ్ భాష బోయిన రవికుమార్ సూపర్వైజర్ షకీల్ తదితరులు అన్ని ఏరియాల నుండి పాల్గొన్నారు.

## ఈ తీర్పు ప్రజలకు న్యాయ వ్యవస్థ పైన గౌరవం పెరుగుతుంది.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి పదిహేను మంది వ్యవసాయ కార్మికుల ప్రాణాలు పోవడానికి కారణమైన నిందితులకు పదేళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధింపు
వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా పంటలను మరియు వ్యవసాయ సామాగ్రిని మాత్రమే తరలించడానికి ఉపయోగించవలసిన ట్రాక్టర్ను చట్టవిరుద్ధంగా వ్యవసాయ కార్మికులను తరలించడానికి ఉపయోగించడమే కాకుండా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్ను నడపడం మూలంగా జరిగిన ప్రమాదంలో, మూసి నది కాలువ నీటిలో మునిగి 15 మంది కార్మికుల ప్రాణాలు పోవడమే కాక 17 మంది క్షతగాత్రులు కావడానికి కారణమైన సంఘటన %జతీ.చీ% 95/2018 కేసులో నిందితులు %ూా%1) ఆలూరు వెంకటనారాయణ %ం/శీ% వెంకటేశ్వరరావు, వయస్సు: 51 సంవత్సరాలు, కులం: చౌదరి, వృత్తి:అగ్రికల్చర్ %=/శీ% లక్ష్మీపురం (%ఎ%) సతనపల్లి (%వీ%) గుంటూరు జిల్లా %ూా%2) దూళిపాళ్ల నాగేశ్వరరావు, %ం/శీ% వీరయ్య, వయస్సు: 41 సంవత్సరాలు, కులం: చౌదరి, వృత్తి:అగ్రికల్చర్, రవిపాళెం పెద్దనందిపాడు,(ఎం) గుంటూరు జిల్లా వాసులను నల్గొండలోని గౌరవ %ూజ ా% కోర్టు దోషులుగా నిర్ధారించింది. వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో %ఖ/ా 304(××), 325,324,109 ూజ, ు ావవ 3(2)(జ), 3(1)(ఎ%) ఆఫ్ ఎస్సీ ఎస్టీ చట్టం మరియు వలిగొండ స్టేషన్ %ూజ చీ% 192/2018, ప్రకారం నల్గొండలోని గౌరవ %ూజ ా% కోర్టు న్యాయమూర్తి గారు ఈ రోజు అనగా 24/03/2024న నిందితులను దోషులుగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితులు లి%ూా%1 కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా రూ. 5,000/-, %ూా%2 కు జరిమానా రూ. 5,000 /-, %ఖ/ా% 181 ఆఫ్ మోటారు వాహనాల చట్టం ప్రకారం విధించడం జరిగింది. లి ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. అఖిల గారు వాదనలు వినిపించారు.

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని అభినందించిన సిఆర్పిఎఫ్ అధికారులు.

**సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారుసిన్హా చేతుల మీదుగా డీజి డిస్క్, ప్రశంసా పత్రాన్ని అందుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 24,**ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని అభినందించిన సిఆర్పిఎఫ్ అధికారులు. సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారుసిన్హా చేతుల మీదుగా డీజి డిస్క్ మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ గడచిన పార్లమెంటు ఎన్నికలను సజావుగా జరిగేలా కృషిచేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కి సోమవారం సిఆర్పిఎఫ్ ఐజిపి చారుసిన్హా ప్రత్యేకంగా అభినందనలు తెలిపి డీజి డిస్క్ మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సోమవారం హైదరాబాదు లోని సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు వీటిని స్వీకరించారు. నిషేధిత మావోయిస్టు ప్రభావిత జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి సమర్థవంతంగా పార్లమెంట్ ఎన్నికలను పూర్తి చేసినందులకు గాను ఈ గుర్తింపు లభించింది. జిల్లాలో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లనే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా పూర్తి చేయగలిగామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం కోల్పోయారు.

- కెసిఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూములు కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరు.
- డంపింగ్ యార్డ్ ప్రారంభించి గొప్పలు చెప్పడం హాస్యాస్పదం.
- 15 నెలల కాలంలో భద్రాచలం పట్టణం అభివృద్ధికి శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ ఏం చూపింది.
- పట్టణ ప్రజలకు ఇసుక కొరత ఎప్పుడు పరిష్కారం చూపుతారు.
- కరకట్ట మధ్యలో ఆగినట్టేనా..
- కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నిధులు తప్ప కాంగ్రెస్ కరకట్టకు ఒక రూపాయి ఇవ్వలేదు.
- బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ విమర్శ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 24,**భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో పాత్రికేయుల తో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కొలిపోయారని గత ప్రభుత్వం లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు రంగుల జండా కలర్లు వేసి మా ప్రభుత్వంలో ఇచ్చాము మేము కట్టాం అని గొప్పలు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో భద్రాచలం పట్టణ ప్రజలకు డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించి నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం అని దాన్ని కూడా ప్రారంభించి మేమే చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని 15 నెలల కాలంలో కాంగ్రెస్ భద్రాచలం పట్టణాభివృద్ధికి శాశ్వత పరిష్కారం ఏమి చూపిందని రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు..

నియోజవర్గ ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయని దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో వంతెన కూలిపోయి ఇప్పటికి ఏడుగురు మరణించారని వెంకటాపురం మండలం లో ఇసుక లారీల లోడు తట్టుకోలేక మరో వంతెన కూలిపోయిందని కనీసం నూతనంగా వంతెనలు నిర్మాణాని కి అధికార ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవడం లేదని డైవర్షన్ రోడ్లు వేసి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు..

కెసిఆర్ ప్రభుత్వంలో 38 కోట్ల రూపాయలతో కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే పనులు మధ్యలోనే ఆగిపోయాయని కనీసం ఒక రూపాయి కూడా అదనంగా కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట మీద ఖర్చు చేయలేదని అన్నారు. కేవలం గత ప్రభుత్వం నిర్మించిన భవనాలు గత ప్రభుత్వం వేసిన రోడ్లు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని. అంతేగాని ఈ ప్రచార ఆర్భాటాలు తగ్గించి ప్రజలపై దృష్టి పెట్టాలని కోరారు....

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల పార్టీ సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, దుమ్ముగూడెం మండల నాయకులు బోల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, కొత్త మల్లేష్, భక్తుల నరసింహులు, అంబటి కర్ర కృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, మొరాల డానియల్ ప్రదీప్, ఖాదర్, కొలిపాక శివ, మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## రంజాన్ పండుగకు విస్తృత ఏర్పాట్లు చేపట్టండి.

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 24,**
కొత్తగూడెం: రంజాన్ పండుగ సందర్భంగా బస్తీలు, గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు. సంబంధిత అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న అయన మున్సిపల్, పోలిసు, పంచాయతి రాజ్ శాఖల సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులకు సోమవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. ఉపవాస దీక్షలు, రంజాన్ పండుగ సందర్భంగా మజీదులు, బస్తీలు, గ్రామాల్లో ఇఫ్తార్ విందులు, ప్రేత్యేక ప్రార్ధనలు జరుగుతున్నాయని ఈ ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, విధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈద్గాలు, మజీదులు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పండుగ రోజు ప్రార్ధనలు నిర్వహించే ఈద్గాలు వద్ద జరిగే ప్రార్ధనల సందర్భంగా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పండుగ ఉత్సవాలు ప్రశాంతగా జరిగేలా చర్యలు తీసుకోవాల ఆదేశించారు.

## పాఠశాలల్లో మౌలిక వసతులకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి.

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.
- జగన్నాథపురం హైస్కూల్ కు లైబ్రరీ పుస్తకాల అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 24,**పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.
పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎన్ ఆర్ ఐ వాసవి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కు చెందిన (పుస్తక మిత్ర) వారి ఆధ్వర్యం లో పాఠశాల ఉపాధ్యాయురాలు దుర్గా శైలజలి విజ్ఞప్తి మేరకు 40 వేల రూపాయల విలువ గల పుస్తకాలను రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు చేతుల మీదగా పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయభాస్కర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జి హెచ్. ఎం బాల్య, ఉపాధ్యాయులు భవాని దేవి, పాపారావు, మాధవి, మని, కావూరి శ్రీనివాసరావు, దుర్గా శైలజ, వెంకటరెడ్డి, వెబ్కాతమ్మ, అరుణ, రాణి వేదకుమారి, సత్యవతి, గంగ, మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, గ్రామ పెద్దలు కోండం పుల్లయ్య, బండపల్లి వెంకటరమణ, బాదార్ల జోషి, బానోత్ బాలాజీ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లకు ఇచ్చిన ప్రభుత్వ హామీ అమలు చెయ్యాలి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ) మార్చ్ 24,**
తెలంగాణ రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అనుబంధం ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం భద్రాద్రి కలెక్టర్ కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా అస్టెంట్ కలెక్టర్ వేణుగోపాల్ కి సమస్య లపై వినతిపత్రం అందించారు.

భారతదేశంలో ఐసిడిఎస్ సంస్థ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఆయాల సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారు దీని కారణంగా అంగన్వాడి కేంద్రాలు సరిగ్గా నడిపే పరిస్థితి లేదు కావున ఈ సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తున్నాం ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారము అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు రూపాయలు 18 వేతనం అమలు చేయాలి రెండోది పాఠశాలలతో సమానంగా వేసవి సెలవులు అమలు చేయాలి .2024 జులై నెలలో అంగన్వాడి టీచర్ ఆయాలను రిటైర్మెంట్ చేసి ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వలేదు వీరికి ప్రభుత్వము ఒప్పుకున్న ప్రకారము రెండు లక్షలు టీచర్ కి ఒక చెల్లించాలి వాలంటరీ రిటైర్మెంట్ అంగన్వాడీలకు ఆమోదించాలి మినీ అంగన్వాడి లకు మెయిన్ అంగన్వాడి గా ప్రమోషన్ ఇచ్చిన తర్వాత కూడా వారికి మెయిన్ అంగన్వాడి వేతనాలు చెల్లించడం లేదు వారికి వెంటనే బకాయిలు చెల్లించి మెయిన్ అంగన్వాడి ల హెూదా కల్పించి జీతాలు చెల్లించాలని .పాత మొబైల్ స్థానం లోకొత్త మొబైల్ ఇవ్వాలి ప్రింటెడ్ రిజిస్టర్ లు సప్లై చేయాలి ,జిరాక్స్



ఖర్చులు చెల్లించాలి , గుడ్లను. ప్రభుత్వమే సరఫరా చేయాలి సెంటర్ అద్దెలు నెలల తరబడి బకాయిలు ఉంటున్నాయి కావున ప్రతినెల అద్దెలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు టీచర్ పోస్టులు ఆయా పోస్టుల తో సహా సిడిపిఓ సూపర్వైజర్ ఎల్డిసి యూ డి సి పోస్ట్ లు కూడా భర్తీ చేయాలివ అంగన్వాడిల జీతము ప్రతినెల 1వ తేదీన చెల్లించాలి, సమ్మె కాలపు జీతాలు చెల్లించాలి, సమ్మె కాలంలో పెట్టినటువంటి కేసులు ఎత్తివేయాలి తదితర డిమాండ్తో గౌరవనీయులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించినము, ప్రభుత్వానికి నివేదించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు గోనే మణి, ప్రమీల, సరోజ, కృష్ణవేణి, లక్మి, సత్యవతి, రమాదేవి, నాగమణి, రమ లక్మి, దన లక్మి, సుశీల,నాయకులు హాజరైనారు.

## మొగిలి పాక గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవం.

- స్వామివారి కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి కుటుంబ సభ్యులు.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 24.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని.

,మొగిలిపాక గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో, అంగరంగ వైభవంగా భ్రమరాంబిక,ఎల్లమ్మ,మునిరాజు,మైసమ్మ,శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవ రెండవ పండుగను ,ఘనంగా చైర్మన్ గంట హరికృష్ణ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు మర్ల మల్లేశం యాదవ్,వైఎస్ చైర్మన్ జడిగే సత్య రాములు యాదవ్,పెద్ద గోర్ల మల్లయ్య,సారీ గొల్ల లక్ష్మయ్య యాదవ్, ,సమక్షంలో కమిటీ మెంబర్లు అందరూ పాల్గొని, శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవం ఒగ్గు కళాకారుల చేత, ఘనంగా నిర్వహించినారు, యాదవ సంఘం కుటుంబ సభ్యులు ఆడపడుచులు పాల్గొని,కేతమ్మకు భ్రమరాంబకు, మైసమ్మకు,బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు యాదవ్ సంఘం కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన విజయ్ గాంధీ.

- మండల ఆదివాసీ కమిటీ" నేతృత్వంలో బహుమతులు ప్రధానం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 24,**బూర్గంపహాడ్ మండల ఆదివాసీ సంఘం నేతృత్వంలో గత వారం రోజులుగా వేపలగడ్డ వేదికగా జరుగుతున్న ప్రీమియర్ లీగ్ సీజన్బి2 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఆయా ఆదివాసీ సంఘాల నాయకులు మరియు సభ్యుల తోడ్పాటు తో కమిటీవారి ఆత్మీయ ఆహ్వానము మేరకు ముఖ్యఅతిథిగా హాజరై, టోర్నీ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ".


మొదటి బహుమతి (తాటి సత్యనారాయణ), కోమరంభీం టీమ్ వేపలగడ్డ, రెండో బహుమతి (కుంజా కృష్ణ), మహేష్ టీమ్-కోయగూడెంలి

మూడో బహుమతి (తాటి వెంకటేశ్వర్లు) వి ఐ పీ స్టార్స్ వేపలగడ్డ.

ఈ టోర్నీ కార్యక్రమంలో ఆదివాసీ మండల అధ్యక్షులు తాటి సత్య నారాయణ ,వేపలగడ్డ మాజీ సర్పంచ్ కుంజా చిన్నబ్బాయి, ఉప్పసాక మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు,నకిరిపేట మాజీ సర్పంచ్ శేర్పా వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు తాటి వెంకటేశ్వర్లు ,కుంజా కృష్ణ, ఎడమ రామారావు, మాజీ వార్డు సభ్యులు కుంజా రాంబాబు,మేనేజ్మెంట్ సభ్యులు మెండి భాస్కర్ , దనసరి శ్రీను, బొర్రా వీర్రాజు, తాటి రామారావు, కాకా రవి, స్థానిక ఆదివాసీ యువత కుంజా ప్రవీణ్ కుమార్ %ళి%బన్ను%రి%, షకీల్, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కు వినతి పత్రము అందజేసిన కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు

- కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలి
- మజ్జిగతో పాటు ఓ ఆర్ ఎస్ కార్మికులకు ఇవ్వాలి




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్),మార్చి 24,** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టియుసిఐ ఇల్లందు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి జిఎం ఈసం కృష్ణయ్యకు వినతి పత్రం అందించారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ పెరుగుతున్న ఎండల మూలంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులకు గురౌచున్నారు. రోజు రోజుకు అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నమూలంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు వడదెబ్బకు గురౌతూ అనారోగ్యాలకు గురౌచున్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలములో అన్ని సంఘాలు చేస్తున్న విజ్ఞప్తుల మేరకు అన్ని కాంట్రాక్టు సెక్షన్లలో పని వేళలు మార్చడం జరిగింది.

ఈ సంవత్సరం కూడా వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టు కార్మికుల బాధలను అర్థం చేసుకొని పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉదయం 6.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పనివేళల మార్చే విధంగా చర్యలు తీసుకోవలని ,కార్మికులకు మజ్జిగతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఇప్పించాలని జిఎం ని కోరారు ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు రైల్వే యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు యాకుబ్ వలి, అశోక్ పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం.



- అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు.
- పట్టుబట్టి కార్పొరేషన్ సాధించిన కూనంనేని.
- సహకరించిన మంత్రులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 24,**కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీతో పాటు సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీలు కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈమేరకు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు. కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు ఆమోదం తెలపడంతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆనందం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వర్రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటిల్కు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఆమోదం లభించడంతో గవర్నర్ ఆమోదంతో త్వరలో గెజిట్ విడుదల కానుంది. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి సాధించానని, కొద్ది రోజుల్లోనే కొత్తగూడెం ప్రాంతం నగరాలకు తీసిపోని విధంగా అన్ని రంగాల్లో అవృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటు వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజల ఆస్తులకు సరైన విలువ పెరుగుతుందన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తున్న కొత్తగూడెం ప్రాంతం మరిన్ని పరిశ్రమల ఏర్పాటు దారులు ఏర్పడతాయని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, జిల్లాలో విస్తారంగా ఉన్న బొగ్గు, విద్యుత్, అటవీ, ఖనిజ సంపద ఆదారిత పరిశ్రమల ఏర్పాటు వేగవంతం కానుందన్నారు. ఎప్పటినుంచో నిలిచిపోయిన పాల్వంచ ఎన్నికలకు అడ్డంకులు తొలిగిపోయాయని తెలిపారు. గెలిసిన 15 నెలల కాలంలోనే కార్పొరేషన్ సాధించి నియోజకవర్గ ప్రజలకు గెలుపు ఫలాలు అందించడం పట్ల అన్నివర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుకు నిరంతరం కృషి చేసిన శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ బిల్లు ఆమోదించడం హర్షించదగ్గ విషయం .

వలిగొండ మండలం ఓబిసి సెల్ అధ్యక్షులు కనకాచారి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు కనకాచారి మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం అభినందనీయమని బీసీలకు విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థలలో ఎన్నికలలో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ విలువ ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేసినారు, ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## అవగాహన లేకుంటే ఇంజనీర్లను అడిగి తెలుసుకోండి

- అవగాహన ఉండి మాట్లాతున్నరా
- మండల అధ్యక్షులు సయ్యద్ హఫీజ్ గారి ఆధ్వర్యంల బీఆర్ఎస్ నాయకుల పత్రికా సమావేశం
- మండల సర్పంచులసంఘం మాజీ అధ్యక్షులు బాబు రావు



**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 24:**షాద్ నగర్ నియోజకవర్గంలోని చౌదర్ గూడెం మండలం టిఆర్ఎస్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు బాబు రావు మాట్లాడుతూ...లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్ట్ ఇక్కడ కట్టాలి ఇంత ఎత్తు ఉంధి అని కెసిఆర్ చెప్పేంత వరకు ఎవ్వరికి సోయి లేదు.లక్ష్మిదేవి పల్లికి నీళ్లు రావాలంటే కృష్ణా నది నుండి ఎత్తి పోత ద్వారా నీళ్లు తీసుకురావాలి. ఇప్పుడే ఇక్కడ అనకట్ట వెయ్యడానికి ఇక్కడ నది పోతలేదు తెలుసుకుని మాట్లాడండి,రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ కింద 6 రిజర్వాయర్లు.నార్లపూర్,ఎదుల,వట్టెం,కరివేన,ఉద్ధండపూర్ 90 శాతం పూర్తి అయ్యింది.ఈ ప్రాజెక్ట్ ద్వారా షాద్ నగర్ నియోజకవర్గం లోని చాలా గ్రామాలకు నీళ్లు కాలువల ద్వారా 5 వేల కోట్ల పై చిలుకు నిధులు కూడా మంజూరు అయ్యాయి.రంగారెడ్డి పాలమూరు అని పేరు పెట్టిందే కెసిఆర్ అనవసరంగా అవాకులు చవాకులు మాట్లాడకండి.అప్పుడు ప్రాజెక్ట్ నిర్మాణానికి కలెక్టర్ శ్రీదేవి గారి ఆధ్వర్యంలో గ్రామ సభకు ప్రస్తుత పరిగి శాసనసభ్యులు రైతులను రెచ్చగొట్టి భూములు ఇవ్వొద్దని రామ్మోహన్ రెడ్డి అడ్డు పడ్డది నిజం కాదా? ఇవ్వాళ చిలకపలుకులు పలుకుతున్నాడు చేతనైయితే మేము ఐదు కట్టినము కరోనా వళ్ళ ప్రపంచం అతలాకుతలం అయ్యింది ఎందుకు ఈ ప్రాజెక్ట్ మిగిలింది మీరు ఒక్కటి కట్టండి అంతే కానీ ఎవ్వరు ఎం చేయ్యలేదు అంటే ఊరుకునేది లేదు ఖబర్దార్.రంగారెడ్డి ఎత్తిపోతల మీద ఎక్కడయినా చర్చకు సిద్ధం ప్రజలు అంత గమనిస్తున్నారు. భవిష్యతులో తగిన బుద్ది చెప్తారు అని అన్నారు.కార్యక్రమంలో సయ్యద్ హాఫిజ్ మండల అధ్యక్షులు,

పడకంటి వెంకటేష్, కొండి యాదయ్య, బాబురావు, జబ్బార్, నర్సింగరావు, రాములు, ధీమ గణేష్, మురళి గంగపుత్ర, మల్లేష్, రాజు, మల్లేష్ , మోతిలాల్, అమీర్ తదితరులు పాల్గొన్నారు

## పీ.హెచ్.డీ రీసెర్చ్ స్కాలర్ గా షేక్ రసూల్ మియా ఎంపిక..



**కోదాడ మార్చి 24 సి కే న్యూస్** కోదాడ పట్టణానికి చెందిన షేక్ రసూల్ మియా తమిళనాడు చెన్నై నందుగల డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన ప్రవేశ పరీక్ష మరియు ఓరల్ ప్రజంటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 4వ ర్యాంక్ సాధించి పీ.హెచ్.డీ సీటు సాధించారు. ఇప్పటికే ఫిజికల్ ఎడ్యుకేషన్ లో 129 రాంక్ సాధించి మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి, జాతీయ స్థాయి స్విమ్మర్ గా, కబడ్డీ ప్లేయర్ గా రాణించి కోదాడ పట్టణ ప్రజల మన్ననలు పొందారు. ఎంజీఆర్ యూనివర్సిటికి చెందిన డాక్టర్. ఎం.మహాలింగం, ప్రొఫెసర్%ఛ% అడిషినల్ హెడ్ పర్యవేక్షణలో "శారీరక దృఢత్వంపై మెడిసిన్ బాల్ శిక్షణ మరియు అధిక-తీవ్రత విరామ శిక్షణ యొక్క వివిక్త మరియు మిశ్రమ ప్రభావాలు".సంబంధించి పరిశోధన చేయనున్నట్లు తెలిపారు. కో-గైడ్ గా హైదరాబాద్ సింబయోసిస్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవిందస్వామి వ్యవహరిస్తారు అని, తనను పీ.హెచ్.డీ చేయమని ప్రోత్సహించిన అన్నయ్య డాక్టర్ హస్సన్ జాని కు మరియు కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా మెండు రాజమల్లు నియామకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 24,**తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు మెండు రాజమల్లు ను స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ద్వారా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. అనంతరం కొత్తగూడెం చీఫ్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్( ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ) బత్తుల రామారావు కు నియామక ఉత్తర్వులు అందజేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరము జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్టేట్ కోర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి చీఫ్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ బత్తుల రామారావు, రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ, స్పెషల్ పబ్లిక్ ప్రొసీక్యూటర్ వెలగల నాగిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు పలివెల సాంబశివరావు, రమేష్ కుమార్, సూరెడ్డి రమణారెడ్డి, గాదె సునంద, అడపాల పార్వతి, జీ.కే. అన్నపూర్ణ,పురోహితులు కొండవీటి దత్తాత్రేయ శర్మ బృందము కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్),మార్చి 24,**
ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం (2025) అంతానికి క్షయ వ్యాధిని భారతదేశం నుండి తరిమి కొట్టడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకోవడంతోనే సాధ్యపడుతుందని అన్నారు. 15 రోజులకు మించి దగ్గు తగ్గనప్పుడు, తెమడ రక్తం పడటం జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేసే నాణ్యమైన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.
క్షయ వ్యాధి మందులతో పూర్తిగా తగ్గిపోతుందని వ్యాధి పూర్తిగా తగ్గిపోయేంత వరకు ప్రభుత్వమే అత్యంత ఖరీదైన మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు మందులు వాడే కాలానికి పోషకాహార నిమిత్తం నెలకు ?1000 రోగి బ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుందని ఇలాంటి సౌకర్యాలు ప్రైవేట్ ఆసుపత్రిలో ఉండవని వ్యాధి లక్షణాలు ఉన్నవారు, గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారు, వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మందులు వాడుతూ వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారందరూ కూడా క్రమం తప్పకుండా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని వైద్యాధికారి కోరారు.
ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి విజయశ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, టీబి నోడల్ ఆఫీసర్ నాగుబండి వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు కౌసల్య, సింగ్, గుజ్జా విజయ, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, నాగలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, శైలజ, రుక్సానా, రజిత, విజయ, కిరణ్, కుమారి, సైదమ్మ, వెంకటరమణ, ధనసరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తుప్పు నర్సయ్య, అంజమ్మ సేవలకు బీసీ సేన నుంచి ఘనమైన సన్మానం



**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 24:**షాద్ నగర్ పట్టణంలో రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఆధ్వర్యంలో మాదిగల హక్కుల కోసం అనేక సంవత్సరాలుగా నిరంతరంగా పోరాటం చేసిన తుప్పు నర్సయ్య,అంజమ్మ గారిని ఘనంగా సన్మానించబడారు. ఎంఆర్పీఎస్ ఉద్యమానికి తమ జీవితాన్ని అంకితం చేసి, దండోరా ఉద్యమం నుండి నేటివరకు సామాజిక న్యాయ పోరాటాల్లో నర్సయ్య, అంజమ్మ పోషించిన కీలక భూమికకు గుర్తింపుగా ఈ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ హాజరై, వీరి సేవలను కొనియాడుతూ, న్యాయం కోసం పోరాడే ప్రతి ఒక్కరికి బీసీ సేన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీసీ వర్గాల ఐక్యత మరియు హక్కుల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రత్యేక అతిథులుగా బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్పా,మహిళా అసెంబ్లీ అధ్యక్షులు వరలక్ష్మి పాల్గొని నర్సయ్య, అంజమ్మ గార్లను సన్మానించి, వారి త్యాగాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు కుర్మన్న, శివ తదితరులు పాల్గొన్నారు. బీసీ వర్గాలకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు, సామాజిక న్యాయ పోరాటాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నేతలు ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. బీసీ హక్కుల కోసం అందరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## చలివేంద్రం ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్ )మార్చి 24,**టేకులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బొడు రోడ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను సోమవారం టేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ఆదేశాల ప్రకారం విపరీతంగా ఎండలు పెరిగిపోవడం వాళ్ళ దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దాహార్తి ని తీర్చడానికి అని గ్రామ పంచాయతీ లో చలివేంద్రం లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల ప్రకారం టేకులపల్లి గ్రామ పంచాయతీ లో రెండు చలివేంద్రం లు ఏర్పాటు చేశామని కార్యదర్శి దీప్తి తెలిపారు.. ఈ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో టేకులపల్లి గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నోముల కళావతి, తాజా మాజీ వార్డు సభ్యులు నోముల భానుచందర్, సుజాత, నాగమణి, ఉమ, యన్ . నరేష్, చంద్రమౌళి, యం. సతీష్, బి. నరేష్ పంచాయతీ సిబ్బంది మూడు. బిచ్చు, ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో బెల్ట్ షాపుల జోరు.. మద్యం ప్రియులు బేజారు..

### బెల్ట్ షాపులకు తరలిపోతున్న మద్యం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చి 24,**
భద్రాచలంలో బెల్ట్ షాపుల జోరు, రోజు, రోజుకు పెరిగి పోతున్నా యని మద్యం ప్రియులు బేజారు చెందుతున్నారు. భద్రాచలంలో మద్యం వ్యాపారస్తు లు సిండికేట్లుగా ఏర్పడి మద్యం బాటిళ్లను ఆటో లు, ద్విచక్ర వాహనాలతో అధిక మొత్తంలో బెల్ట్ షాపుల కు అధి క ధరలకు తరలిస్తు లక్షలా ది రూపాయలు కూడ గట్టు కుంటున్నారని ఆరో పణలు సర్వత్రత వ్యక్తమౌతున్నాయి.బెల్టు షాపులకు తరలిస్తూ మద్యం ప్రియుల జేబు లకు చిల్లులు పెడుతున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తూ రోజుకు లక్షలాది రూపాయలు మద్యం ప్రియుల వద్ద నుండి దోచుకుంటున్నారు. పవిత్ర పుణ్య క్షేత్రమైన భద్రాచలం లో సాయంకాలం కాగానే రోడ్లన్నీ రద్దీగా మారి మద్యం దుకాణం, బెల్ట్ షాపులలో తిష్ట వేసి మద్యం సేవిస్తూ షాపుల ముందు గంటల కొద్దీ ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు నిలిపి ఉంచుతున్నారు. దీంతో రోడ్డుపై వచ్చి పోయే వాహనాలుతో ప్రమాదాలు జరిగే అవ కాశాలు పొంచి ఉన్నాయని పలువురు అభి ప్రాయాలను వ్యక్తం చేస్తు న్నారు.అతిగా మ ద్యం సేవించి రాత్రి సమయం లో మద్యం తాగిన మత్తులో వాహనాలను నడిపి ప్రమాదాలకు జరిగిన సం ఘటనలు చూస్తూన్నామని, అయి నప్పటి కీ మద్యం ప్రియులలో ఎటువంటి మార్పులు రావడం లేదని అధికారులే స్పం దించి బెల్ట్ షాపులను అదుపు చేయ కపోతే ఇంకా ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం మత్తులో శాంతి భద్రత లకు సైతం విఘాతం కలిగేటట్లుగా ప్రవర్తిస్తు న్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మ ద్యం సిండికేట్ వ్యాపారస్తులు వారి స్వలాభాల కోసం పట్టణంలోని చిరు వ్యాపారస్తులను ప్రోత్సహిస్తూ బెల్ట్ షాపుకు మద్యం అందజే యాలంటే 5000 డిపాజిట్ తీసుకొని, షాపుకు మద్యం ఇస్తున్నట్లుగా ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి.మద్యంపై అధిక లాభాలు వస్తా యని ఆశలు కల్పించి పాన్ షాపుల దగ్గర నుండి హోటల్స్, రెస్టారెంట్స్,కిరాణా షాపులు అనేక రకాల చిరు వ్యాపార సముదాయాలలో బెల్ట్ షాపులను పెట్టిస్తూ ప్రజలకు మద్యాన్ని అందుబాటు లో ఉంచుతూ మద్యానికి బానిస లు చేస్తున్నారని ఆరో పణలు వ్యక్తమౌతున్నాయి. భద్రాచలంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తు మద్యాన్ని అధిక రేట్లకు విక్రయిస్తూ మద్యం ప్రియులను అడ్డంగా దోచు కుంటుంటే ఆప్కారి శాఖ (ఎక్సైజ్) అధికారులు మౌనం వహించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావ డం లేదని ప్రజలలో చర్చనీ యాంశమైంది. ఇప్పటికైనా (ఆబ్కారీ ) ఎక్సైజ్ శాఖ అధికా రులు భద్రాచలం పట్టణంలో ఉన్న బెల్టు షాపులను అదుపు చేసి మద్యం మత్తు నుండి యువతకు విముక్తి కలిగించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## రంగారెడ్డి జిల్లా బిజెపి నూతన అధ్యక్షులు రాజ్ భూపాల్ ని కలిసిన బిజెపి నాయకులు

**బిజెపి రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పసుల నరసింహ యాదవ్**

**రంగారెడ్డి జిల్లా బిజెపి సాంస్కృతిక శాఖ కోకన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



**సి కే న్యూస్ షాద్ నగర్:మార్చ్ 24:** రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి నూతన అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు పసుల నరసింహ యాదవ్ మరియు రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి. అనంతరం రాజ్ భూపాల్ మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు పార్టీలో అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ తెలంగాణలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టించాలని, ముఖ్యంగా రాజకీయాల్లోకి యువత రావాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జుట్టురు గోపాల్ రెడ్డి,కుమార్ గుప్తా, సురేష్, మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ గురు బ్రహ్మ సతీష్ నాయర్ గురు స్వామి కల నెరవేరే వేళాయరా




- **నందిగామ అయ్యప్ప టెంపుల్ పునర్నిర్మాణానికి బీజం వేసిన శ్రీ శ్రీ శ్రీ గురు బ్రహ్మ సతీష్ నాయర్ గురు స్వామి**
- **బుధవారం రోజు నందిగామ శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ పునః ప్రతిష్ట**
- **శ్రీశ్రీశ్రీ గురుబ్రహ్మ గిరీష్ నాయక్ గురుస్వామి ఆధ్వర్యంలో**
- **విజయవంతం చేయాలని శ్రీ గిరీష్ నాయర్ గురు స్వామి చేయాలని పిలుపు.**

**సి కే న్యూస్ షాద్ నగర్:24:**నందిగామలోని అయ్యప్ప స్వామి ఆలయం పునర్నిర్మాణానికి శ్రీ శ్రీ శ్రీ సతీష్ నాయర్ స్వామి శ్రమించి, తన విశ్వాసంతో మళ్లీ భక్తులందరికీ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. ఆలయ పునర్నిర్మాణం కోసం మొట్టమొదటిగా విరాళాలు సేకరించి, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రయత్నించారు. అయితే, దురదృష్టవశాత్తు శ్రీ శ్రీ శ్రీ గురు బ్రహ్మ సతీష్ నాయర్ గురుస్వామి స్వామి అకాల మరణం చెందారు. ఆయన ఆశయాన్ని కొనసాగించేందుకు ఆయన కుమారుడు శ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి ముందుకు వచ్చారు. వారి కుటుంబం మరియు భక్తులు, ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో పునర్నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈనెల 26వ తేదీన అయ్యప్ప స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.
విరాళాలు రాసి ఇవ్వని భక్తులు పునర్నిర్మాణ కార్యక్రమం వరకు ఇచ్చి ఆ స్వామి కృపకు పాత్రులు కాగలరు....
శ్రీ స్వామియే శరణమయ్యప్ప శ్రీ స్వామియే శరణమయ్యప్ప శ్రీ స్వామియే శరణమయ్యప్ప

# మద్దెల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ





**భద్రాద్రి కొత్తగూడెం సి కే న్యూస్** ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబేద్కర్ వాది ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సతీమణి ఎస్తేర్ రాణి ఇటీవల మరణించడం జరిగింది. సోమవారం
ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామరెడ్డి మద్దెల శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎంపీతో పాటు తెలంగాణ ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ తమ బృందంతో సారయ్య కాలనీలో గల ఆచార్య డాక్టర్ మద్దెల గృహాన్ని సందర్శించి పరామర్శించారు.
ఎస్తేర్ రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.
ఈ సందర్భంగా రఘురామిరెడ్డి ఎస్తేర్ రాణి ఆకస్మిక మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.
జీవిత భాగస్వామిని కోల్పోయిన నష్టాన్ని పూడ్చలేమని కానీ ధైర్యంతో ముందుకు సాగాలని తామంతా మీకు అండగా ఉంటామని ఆచార్య డాక్టర్ మద్దెలకు వారి పిల్లలకు ధైర్యం చెప్పారు. ఈ ఆత్మీయ నివాళి కార్యక్రమంలో లావుడియా సత్యనారాయణ నన్నే సాహెబ్ భాస్కర్ మోహన్ లాల్ మద్దెల అభిషేక్ మద్దెల జరూష మద్దెల సాయి సుధీర్ కేదాసి కిరణ్ సుమన్ పాల్ సుహాస్ తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# వెల్ కమ్ టూ సునీత....

సునీతా విలియమ్స్.. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆమె రాక కోసం ఎదురుచూస్తోంది. వారం రోజుల కోసమని అంతరిక్షంలోకి వెళ్లిన ఆమె.. 9 నెలల తర్వాత భూమి మీదకు రానున్నారు. ఐఎస్ఎస్‌తో.. నాసా క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ కూడా విజయవంతమైంది. దాదాపు 300 రోజుల తర్వాత ఆవిడ తిరిగి వచ్చారు గతేడాది అంతరిక్షంలోకి వెళ్లిన సునీత విలియమ్స్.. దాదాపు 300 రోజుల తర్వాత దివి నుంచి భువికి తిరిగిరానున్నారు. ఆమె రాక కోసం.. ఈ భూగోళమంతా ఎదురుచూస్తోంది. ఆవిడని తిరిగి రప్పించేందుకు.. నాసా చేపట్టిన క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ సైతం విజయవంతమైంది. అస్ట్రోనాట్స్.. కొత్త క్రూకు వెల్‌కమ్ చెప్పారు. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో 11 మంది అస్ట్రోనాట్స్ ఉన్నారు. 2 రోజుల పాటు హ్యాండోవర్ ప్రక్రియ పూర్తి కావడంతో బుధవారం సునీత విలియమ్స్.. భూమి మీదకు చేరుకున్నారు.సునీత విలియమ్స్.. అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారత సంతతి మహిళ. వ్యోమనౌకలో తలెత్తిన లోపాలతో.. ఆమె 9 నెలలుగా పైనే ఉండిపోయారు. గతేడాది జూన్ 5న సునీత అంతరిక్షంలోకి వెళ్లారు. తిరిగి అదే నెలలో భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. కానీ.. అది జరగలేదు. సునీత స్పేస్‌లోకి వెళ్లి.. 280 రోజులు దాటింది. భూకక్ష్యకు సుమారు 400 కిలోమీటర్ల ఎత్తున ఉన్న ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌కి.. సునీతను, ఆమె సహ వ్యోమగామి బుచ్ విల్మోర్‌ని.. బోయింగ్ స్టార్‌లైనర్ విజయవంతంగా తీసుకెళ్లింది.వారిని అక్కడ దించేసిన తర్వాత.. అది పనిచేయడం మానేసింది. నాసా టీమ్ భూమి మీద నుంచి స్టార్‌లైనర్‌కు చేసిన రిపేర్లు కూడా పనిచేయలేదు. అలా.. వారం రోజుల కోసం వెళ్లి.. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీత విలియమ్స్.. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ క్రూ-10 వ్యోమ నౌకను స్పేస్‌లోకి పంపారుసునీత స్పేస్ ఎపిసోడ్‌లో గమ్మత్తైన విషయం ఏమిటంటే.. స్టార్ లైనర్ స్పేస్ షిప్‌ని టెస్ట్ చేసేందుకు వెళ్లిన సునీత, విల్మోర్.. అదే స్టార్ లైనర్ పనిచేయకపోవడంతో.. అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు.. వాళ్లిద్దరూ క్షేమంగా భూమి మీదకు దిగి రావాలని అంతా కోరుకుంటున్నారు. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోవడం వల్ల.. సునీత ఆరోగ్య కాస్త క్షీణించింది. ఆవిడ బరువు తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. అంతరిక్షంలో పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని.. అందువల్ల బలహీనంగా కనిపిస్తున్నారని చెబుతున్నారు. దీర్ఘకాలంలో అంతరిక్షంలో ఉన్నవారికి.. స్పేస్ ఎనీమియా వస్తుంది. మైక్రో గ్రావిటీకి గురై.. ఎర్ర రక్తకణాల క్షీణత ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే.. ఇప్పటివరకు రిలీజైన ప్రతి ఫోటోలో.. సునీత ఆత్మవిశ్వాసంతో.. చిరునవ్వుతో కనిపించారు.అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములను ఎలాగైనా భూమిపైకి తీసుకురావాలని నాసా విశ్వ ప్రయత్నాలు చేసింది. ప్రతిసారి ఏదో ఒక ఆటంకం ఏర్పడి.. పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పగ్గాలు చేపట్టాక.. సునీతా విలియమ్స్, విల్మోర్‌ని.. భూమిపైకి తీసుకొచ్చే బాధ్యతను.. స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. దాంతో.. వారి రాకపై ఓ క్లారిటీ వచ్చింది. మార్చి 19న నాసా క్రూ-10 మిషన్ ద్వారా.. వాళ్లిద్దరూ తిరిగి భూమికి వచ్చారు.9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. ఎన్నో అనుమానాలని పటాపంచలు చేస్తూ.. సునీత, విల్మోర్ భూమిపై కాలు మోపనున్నారు. సునీతా విలియమ్స్ భారతీయ మూలాలున్న మహిళ. ఆమె తండ్రి గుజరాతీ. తల్లి ఉర్సులిన్ స్లోవేనియన్ మహిళ. సునీత అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి. కానీ.. ఆవిడ గతంలో ఎప్పుడూ ఇన్ని రోజుల పాటు అంతరిక్షంలో ఉండలేదు. ఇప్పుడు ఆవిడ క్షేమంగా భూమిపైకి తిరిగి రావాలని అంతా కోరుకుంటున్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా.. మూలాల్ని మర్చిపోవద్దంటారు. ఈ విషయంలో.. సునీత విలియమ్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. భారతీయ మూలాలున్న ఆమె.. మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను మర్చిపోలేదు. అంతరిక్షంలోకి వెళ్లినా.. భారతీయత గొప్పదనాన్ని చాటారు. ఇండియన్ యూత్‌కు.. స్ఫూర్తిగా నిలిచారు.అమెరికాలో పుట్టి పెరిగినా.. సునీతా విలియమ్స్ ఎప్పుడూ తన సాంస్కృతిక వారసత్వాన్ని మర్చిపోలేదు. ప్రతి మిషన్‌లో.. ఆమె తన భారతీయతని చాటే ప్రయత్నం చేసింది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కి భగవద్గీతను తీసుకెళ్లినా.. స్పేస్‌లోనే దీపావళిని జరుపుకున్నా.. ఆమె తన భారతీయ వారసత్వం పట్ల ఉన్న గౌరవాన్ని.. అనేక విధాలు ప్రదర్శించారు. బోయింగ్ స్టార్‌లైనర్‌లో అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు.. సమోసాలను తీసుకెళ్లారు.తనకెంతో ఇష్టమైన భారతీయ వంటకాల పట్ల.. ఆమెకున్న ప్రేమను వ్యక్తం చేశారు. అంతరిక్షంలో సునీతకు మరపురాని అనుభవం ఏదైనా ఉందంటే.. స్పేస్ స్టేషన్‌లో దీపావళి జరుపుకోవడమే. భారత్ నుంచి వలసెళ్లిన తన తండ్రిని గుర్తు చేసుకుంటూ.. దీపావళి జరుపుకున్నారు. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో దీపావళిని జరుపుకోవడం వల్ల.. భారతీయ వారసత్వంతో ఆమెకున్న కనెక్షన్ ఎంత గొప్పదో అందరికీ అర్థమైంది. సాంస్కృతిక మూలాల్ని.. ఆమె ఎప్పటికీ మర్చిపోదనే విషయం.. అప్పుడే తెలిఖింది.సునీతా విలియమ్స్.. తన జీవితంలో ముఖ్యమైన మార్గదర్శకాలుగా ఉన్న భగవద్గీతని సైతం అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. అందులోని బోధనలు.. ఆమెకు బలాన్ని, ఓదార్పును అందించాయని తెలిపారు. స్పేస్ స్టేషన్‌లో.. ఈ పవిత్ర గ్రంథాలు ఆమెకు శాంతిని చేకూర్చాయి. విశ్వంలోని సుదూర ప్రాంతాల్లోనూ లోతుగా పాతుకుపోయిన ఆధ్యాత్మికత.. ఎలాంటి మార్గదర్శకత్వాన్ని అందించగలదో సునీత చూపించారు. తన కెరీర్ అంతటా.. సునీత ఎంతోమంది భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఆమె సక్సెస్ స్టోరీ.. చాలా మందికి సైన్స్, టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనల్లో కెరీర్ కొనసాగించేందుకు ప్రేరణనిచ్చింది. యువత.. తమని తాము బలంగా నమ్మలని.. అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని ప్రోత్సహించారు. సునీత జర్నీ.. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అంకితభావం, కృషితో.. ఏదైనా సాధ్యమేనని నిరూపిస్తుంది.సునీత.. తన అంతరిక్ష ప్రయాణంలో.. వినాయకుడి విగ్రహాన్ని కూడా తీసుకెళ్లారు. గణపతి తన జీవితంలో మార్గదర్శిగా ఎలా ఉన్నాడో.. ఆమె వివరించారు. గణేశుడిని అంతరిక్షంలోకి తీసుకెళ్లడం ద్వారా.. సునీతా విలియమ్స్ తన భారతీయ మూలాలతో ఉన్న సంబంధాన్ని.. ఈ ప్రపంచానికి చాటి చెప్పింది. తన సంస్కృతి, ఆధ్యాత్మికతలో కొంత భాగాన్ని.. అంతరిక్షం దాకా మోసుకెళ్లింది. ఆమె ఎంత దూరం ప్రయాణించినా.. సాంస్కృతిక, ఆధ్యాత్మిక గుర్తింపు.. ఆమె ప్రయాణంలో ప్రధాన భాగంగా ఉందని తెలియజేసింది. ఈ చర్యలన్నింటితో.. భారతీయ వారసత్వంతో తనకున్న సంబంధాన్ని.. అంతరిక్షం నుంచి అందరికీ చాటి చెప్పింది సునీతా విలియమ్స్.





# ఎండలు పెరిగిపోతున్నాయ్.. ఏసీ లేకున్నా ఇంటిని చల్లగా ఉంచుకోండిలా..!

కొన్నేళ్లుగా ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోతున్నాయి. వాతావరణంలో వేడి బాగా పెరుగుతోంది. దాని నుంచి ఉపశమనం పొందడానికి ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు ఉపయోగించాల్సిందే. వాటిని కొనడానికి అయ్యే ఖర్చుతోపాటు వాటి నిర్వహణ, విద్యుత్ ఖర్చు కూడా భరించాల్సిందే. అంతేకాదు పేదలు, మధ్య తరగతి వారు ఏసీలు, మంచి కూలర్లు కొనలేరు. ఏవైనా సాధారణ, తక్కువ ధరలో దొరికే అన్ బ్రాండెడ్ కూలర్లు మాత్రమే కొంటుంటారు. తద్వారా తగిన చల్లదనం ఉండదు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్దగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండానే.. మన ఇంటిని చల్లగా ఉంచుకోవచ్చు. వాటి వల్ల ఇంట్లో చల్లదనంతోపాటు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటి వినియోగం కూడా తగ్గుతుంది. మరి అవేమిటో తెలుసుకుందామా..?



### పైకప్పుపై కోటింగ్, టైల్స్...

ఒకే అంతస్తు ఉండే వ్యక్తిగత (ఇండివిడ్యుయల్) ఇళ్లు, అపార్ట్ మెంట్లలో అన్నింటికన్నా పై అంతస్తులో ఉండే ఫ్లాట్ల సీలింగ్ పైకి ఎండ నేరుగా పడుతుంది. అందువల్ల పైకప్పు (సీలింగ్) బాగా వేడెక్కి ఆ వేడి ఇంట్లోకి వస్తుంది. ముఖ్యంగా ఇలా పైకప్పు వేడెక్కి ఉన్నప్పుడు సీలింగ్ ఫ్యాన్ వినియోగించడం వల్ల ఫ్యాన్ పైకప్పు వేడిని గదిలోకి విడుదల చేసి.. వేడి మరింత పెరుగుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే పైకప్పు పైన నేరుగా ఎండ పడే ప్రాంతంలో కూల్ సిమెంట్ కోటింగ్ లేదా రిఫ్లెక్టివ్ కోటింగ్ వేయించాలి.

కూల్ సిమెంట్ కోటింగ్ అంటే ఒక రకం క్రిస్టల్స్ కలిపి ఉన్న పొడి, సాధారణ సిమెంటు మిశ్రమం. తెలుపు రంగులో ఉండే ఈ మిశ్రమం సూర్యరశ్మిని ఏమాత్రం సంగ్రహించకుండా పరావర్తనం చెందిస్తుంది. అందువల్ల పైకప్పు వేడెక్కదు. ఇంటి లోపల చల్లగా ఉంటుంది. కూల్ సిమెంట్ మిశ్రమం కాకుండా కేవలం తెలుపు రంగులో ఉండే సాధారణ రిఫ్లెక్టివ్ కోటింగ్ లు కూడా లభిస్తాయి. వాటి వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. తెలుపు రంగుకు ఉండే పరావర్తన గుణం వల్ల పైకప్పు తక్కువగా వేడవుతుంది. ఇంటి లోపలి వైపు సీలింగ్ కు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో కోటింగ్ వేయిస్తే పైకప్పు వేడి ఇంట్లోకి ప్రవేశించకుండా ఉంటుంది.



ఇంట్లో పైకప్పుకు కొంచెం కిందుగా థర్మాకోల్ తో ఫాల్స్ సీలింగ్ ఏర్పాటు చేసుకోవడం వల్ల కూడా ఇంట్లో చల్లదనం నెలకొంటుంది. ముఖ్యంగా ఆఫీసులు, చిన్న చిన్న కార్యాలయాల్లో ఇవి ఎక్కువ ఉపయుక్తంగా ఉంటాయి.

డాబా పైన నేరుగా వదిలేయకుండా.. మొజాయిక్ టైల్స్ వంటివి వేయిస్తే కూడా పైకప్పు వేడవకుండా ఉంటుంది. దీనివల్ల ఇంట్లో చల్లగా ఉంటుంది.

### తెర చాపలతో ఎంతో ప్రయోజనం

ఇంట్లో కిటికీలు, తలుపుల వద్ద తెర చాపలను, నారతో తయారయ్యే చాపలను అమర్చుకోవడం వల్ల ఇంట్లోకి వేడి గాలి రాకుండా ఉంటుంది. ఈ చాపలు వేడిని అడ్డుకుంటాయి. దాంతో ఇంట్లోకి చల్లటి గాలి వీస్తుంది. ముఖ్యంగా ఇంట్లోకి గాలి వీచే దిక్కుల్లో ఉన్న కిటికీలు, తలుపుల వద్ద తెరచాపలు ఏర్పాటు చేసి, వాటిని తరచూ కొంత నీటితో తడుపుతూ ఉండడం వల్ల ఇంటి లోపలి ఉష్ణోగ్రత ఏకంగా నాలుగైదు డిగ్రీలు తగ్గే అవకాశం ఉంటుంది. తెరచాపలే కాకుండా కూలర్లలో వినియోగించే తరహా గడ్డి చాపలు, మ్యాట్ లు కూడా లభిస్తాయి. అవి నీటిని ఎక్కువ సేపు పట్టి ఉంచుతాయి. దీంతో ఎక్కువ సేపు చల్లదనం ఉంటుంది. తెర చాపలు, మ్యాట్ ల వంటివి లేకపోతే కాస్త మందమైన బెడ్ షీట్లు, పెద్ద సైజు టవల్స్ వంటివి కూడా నీటితో తడిపి తలుపులు, కిటికీల వద్ద కట్టుకోవచ్చు.

### మొక్కలు పెంచితే ఎన్నో ప్రయోజనాలు

ఇంటి చుట్టూ ప్రదేశం ఉంటే మొక్కలు పెంచడం వల్ల చల్లదనం నెలకొంటుంది. అపార్ట్ మెంట్లు అయితే బాల్కనీలో కుండీలు పెట్టుకుని.. వాటిలో మొక్కలు పెంచొచ్చు. ముఖ్యంగా తీగ మొక్కలు పెంచడం వల్ల అవి ఎక్కువ వైశాల్యం విస్తరించి, చల్లదనాన్ని ఇవ్వగలుగుతాయి. ఇక ఇండివిద్యువల్ ఇల్లు అయి ఉండి.. ఇంటి చుట్టూగానీ, ముందు, వెనుకగానీ ఖాళీ స్థలం ఉంటే చెట్లు పెంచడం ఎంతో మంచిది. వాటి వల్ల అన్ని కాలాల్లోనూ ప్రయోజనం ఉంటుంది.

ఇంటి పైకప్పుపై చిన్నపాటి తోటను పెంచడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. దీనినే రూఫ్ టాప్ గార్డెన్ అంటారు. డాబాపై వీలైనంత వరకు గార్డెన్ ను ఏర్పాటు చేసుకోవడం వల్ల పైకప్పు వేడెక్కకుండా.. ఇల్లు చల్లగా ఉంటుంది. అంతేగాకుండా మనకు కావాల్సిన కూరగాయలు, పూలు వంటివీ మనమే పండించుకున్నట్లూ ఉంటుంది.

మొక్కలు, చెట్లు ఉన్న ఇళ్లు, పరిసరాల్లో.. చుట్టూ ఉన్న ప్రాంతాల కంటే రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది.

### ఈ జాగ్రత్తలు చేపడితే మంచి చల్లదనం

సీలింగ్ వేడెక్కి ఉన్నప్పుడు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్లను వినియోగించకుండా.. టేబుల్/పెడస్ట్రల్ ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటిని చల్లదనం కోసం వినియోగించడం బెటర్. గదిలో నేలను నీటితో కడగడం వల్ల ఆ నీరు మెల్లగా ఆవిరవుతూ గదిలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. రెండు పూటలా ఇలా చేయడం వల్ల చల్లగా ఉంటుంది.

ఇంట్లో అవసరం లేనప్పుడు లైట్లు ఆర్పేయడం, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆఫ్ చేయడం మంచిది. లేకుంటే ఆ పరికరాలు నడుస్తున్నంత సేపూ వేడి వెలువడుతూనే ఉంటుంది. దీంతో ఇంట్లో ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. అంతేకాదు ఎలక్ట్రానిక్ పరికరాలను ఆఫ్ చేయడం వల్ల విద్యుత్ బిల్లు కూడా తగ్గుతుంది. ఇంట్లో నేరుగా ఎండ పడని దిశల్లో ఉన్న కిటికీలు, తలుపులు తెరిచి ఉంచడం వల్ల ఇంట్లోకి గాలి ప్రవాహం పెరుగుతుంది. దానివల్ల కూడా చల్లదనం కలుగుతుంది. ఇదే సమయంలో ఎండ పడే దిశల్లో ఉన్న కిటికీలను మూసివేయడం, వీలైతే ఆ కిటీకీలకు బయటివైపు నుంచి కర్టెన్లు వంటివి ఏవైనా అడ్డుగా పెట్టడం మంచిది. సాయంత్రం కాగానే కిటికీలను తెరిచి ఉంచాలి. అందువల్ల ఇంట్లోని వేడి బయటికి వెళ్లిపోయి.. చల్లగాలి లోపలికి వస్తుంది. వేసవి సమయంలో ఇంటి పైకప్పుపై, బయటి గోడలకు తెలుపు రంగు వేయించడం వల్ల ఇంట్లో చల్లదనం ఉంటుంది. ఇక ఇంట్లో ఎక్కువ వేడిని ఉత్పత్తి అయ్యేది వంట గదిలోనే. వంట గదిలోని వేడి బయటికి వెళ్లిపోయేలా వంట గదికి వెంటిలేటర్ ఉండేలా చూసుకోవాలి. ఈ వెంటిలేటర్లకు ఎగ్జాస్టింగ్ ఫ్యాన్లు అమర్చుకోవాలి. లేకుంటే వంట గదిలోని వేడి ఇంట్లో నిండిపోతుంది.

### మంచు గడ్డలు, నీటితో మ్యాజిక్..

ఏసీ లేకున్నా.. ఇంట్లోని ఏదైనా గదిలో బాగా చల్లదనం కావాలనుకుంటే మంచు గడ్డలు, చల్లని నీటితో సులువుగా వేడిని తగ్గించుకోవచ్చు. ఫ్రిజ్ లోంచి తీసిన ఐస్ క్యూబ్ లను గానీ, చల్లటి నీటినిగానీ ఏదైనా వెడల్పాటి పాత్రలో పెట్టి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా అమర్చాలి. కొద్దిసేపటిలోనే గదిలో ఉష్ణోగ్రత బాగా తగ్గిపోవడం గమనించవచ్చు. అయితే ఆ గదిలోకి బయటి నుంచి వేడి గాలి రాకుండా తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. అప్పుడు చల్లదనం ఎక్కువ సేపు ఉంటుంది.

మంచు లేకపోయినా సరే కేవలం సాధారణ నీటిని వెడల్పాటి పాత్రలో పోసి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా పెట్టినా కూడా ఆ గదిలో రెండు మూడు డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలను తగ్గించుకోవచ్చు.

### శరీరాన్నీ చల్లగా ఉంచుకోండి

మనం ఇంటిని చల్లగా ఉంచుకునేందుకు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. మన శరీరం వేడిగా ఉంటే ప్రయోజనం ఉండదు. అటు ఇంటిని చల్లగా ఉంచుకునే పని చేస్తూనే.. శరీరాన్ని చల్లబరిచేందుకు చల్లటి నీళ్లు, నిమ్మరసం, జ్యూస్ ల వంటివి తాగడం బెటర్. దీంతోపాటు రుమాలు వంటి దానికి చల్లటి నీటిలో తడిపి.. శరీరంలో రక్త ప్రసరణ చాలా ఎక్కువగా ఉండే మణికట్టు, మెడ వంటి ప్రాంతాల్లో పెట్టుకోవడం ద్వారా శరీరం చల్లబడుతుంది.

ముఖ్యంగా ఎండాకాలంలో లేత రంగు కాటన్ వస్త్రాలు ధరించడం మేలు. అంతేగాకుండా వస్త్రాలు కొంచెం వదులుగా కూడా ఉండేలా చూసుకోవాలి. కాటన్ వస్త్రాల వల్ల గాలి బాగా ఆడి, చెమట ఆరిపోతుంది. తద్వారా శరీరం చల్లగా ఉంటుంది. ఎండాకాలంలో చెమట ఎక్కువగా పట్టడం వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గిపోతుంది. ఇది ప్రమాదకర పర్యవసానాలకు దారితీస్తుంది. అందువల్ల నీరు ఎక్కువగా తాగాలి. తగినంత నీరు శరీరానికి అందితే.. చెమట కూడా ఎక్కువగా పట్టి శరీరం చల్లగా ఉంటుంది.

రాత్రి పడుకునేందుకు కూడా బెడ్ పై కాటన్ దుప్పట్లను, తలగడలకు కాటన్ తొడుగులకు వేయడం వల్ల చల్లటి అనుభూతి ఉంటుంది.

బాగా వేడిగా అనిపించినప్పుడుగానీ, రాత్రి నిద్రపోయే ముందుగానీ తల స్నానం చేయడం బెటర్. దీనివల్ల శరీరంలోని వేడి తగ్గిపోయి.. ఒకటి రెండు గంటల వరకు హాయిగా ఉంటుంది. నిద్రపోయే ముందు స్నానం చేయడం వల్ల శరీరం చల్లబడడంతోపాటు నిద్ర కూడా బాగా పడుతుంది.

### త్వరలో అందుబాటులోకి కొత్త తరహా పాలిమర్

ఎండల నుంచి రక్షణ కల్పించి ఇంట్లో చల్లదనాన్ని కలిగించేలా ఇటీవలే శాస్త్రవేత్తలు కొత్త తరహా పాలిమర్ ను అభివృద్ధి చేశారు. అది సూర్యరశ్మిని చాలా వరకు పరావర్తనం చెందించే ఈ పాలిమర్ ధర కూడా తక్కువే ఉంటుందని చెబుతున్నారు. ఇళ్లు, వాణిజ్య సముదాయాలు సహా అన్ని చోట్లా ఈ పాలిమర్ పొరను వినియోగించుకోవచ్చు.

# కాక పుట్టించిన బ్యూటీ మరో బిగ్ ఆఫర్!



కోలీవుడ్ స్టార్ శింబు సోలో గా సినిమాలు చేస్తూనే స్టార్ హీరోల చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే గత ఏడాది మాత్రం ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. ప్రస్తుతం కమల్ హాసన్ తో కలిసి %-%థగ్ లైఫ్%-% లో నటిస్తున్నాడు. అధికారికంగా చేతిలో ఉంది ఈ సినిమా ఒక్కటే. ఈనేపథ్యంలో తాజాగా శింబు 49వ చిత్రం ఖరారైంది. %-%పార్కింగ్%-% ఫేం రామ్ కుమార్ బాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దావన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఇది ఒక డిఫరెంట్ స్టోరీతో తెరకెక్కుతోందని చిత్ర వర్గాలు అంటున్నాయి. ఇందులో హీరోయిన్ గా డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ ని ఎంపిక చేసారు. దీంతో అమ్మడికిది బిగ్ ఛాన్స్ గా మారింది. డ్రాగన్ విజయంతో కోలీవుడ్ సహా టాలీవుడ్ లో సంచలనమైన సంగతి తెలిసిందే. అందం.. అభినయం బోల్డ్ అప్పిరియన్స్ తో ఇప్పటికే యువత అటెన్సన్ డ్రా చేసింది.ఇంటర్నెట్ సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో హీటెక్కిస్తుంది. దీంతో ఇప్పటికే రెండు తెలుగు సినిమాలకు కూడా సైన్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. ఆ రెండు డ్రాగన్ తర్వాత వచ్చిన అవకాశాలే. తాజాగా శింబు సినిమాలో ఛాన్స్ రావడంతో? కయాదు కెరీర్ టర్నింగ్ ఛాన్స్ గా మారే అవకాశం లేకపోలేదు. శింబుతో హీరోయిన్ గా చేసిన భామలు కాలక్రమంలో అగ్ర హీరోయిన్లుగా ఎదిగారు. ఈ నేపథ్యంలో కయాదు కూడా ఆ రేంజ్ కి చేరుకోవాలని నెటి జనులు కోరుకుంటున్నారు. కయాదు లోహర్ తెలుగులో మూడు ఏళ్ల క్రితమే శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన %-%అల్లూరి%-% లో నటించింది. కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడంతో కయాదు పేరు వెలుగులోకి రాలేదు. ప్రస్తుతం అనుదీప్ కేవి దర్శకత్వంలో రూపొందుతున్న ఫంకీ సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయింది.

# మిర్నా మీనన్ అద్భుత మైన లుక్



# కాస్మో ఇండియా ముఖచిత్రంపై అలయ ఎఫ్ వైబ్రంట్ జర్నీ





# దేవియాని.. మినీ స్కర్ట్ లో కిర్రాక్ స్టైల్

టాలెంటెడ్ యాక్ట్రెస్ దేవియాని శర్మ తన నటనతో పాటు ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌తో కూడా మంచి గుర్తింపు సంపాదించుకుంటోంది. మోడలింగ్‌లో కెరీర్‌ను మొదలుపెట్టిన ఈ ముంబై బ్యూటీ, 'అనగనగా', 'సైతాన్', 'సేవ్ ద టైగర్స్' వంటి వెబ్‌సిరీస్‌ల ద్వారా ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. నటనతో పాటు సోషల్ మీడియాలోనూ విపరీతంగా యాక్టివ్‌గా ఉండే ఈ అమ్మడు.. గ్లామర్ ఫొటోషూట్లతో ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తుంటుంది. ఇక లేటెస్ట్ గా దేవియాని షేర్ చేసిన ఫోటోస్ మరోసారి నెటిజన్లను షాక్‌కు గురి చేశాయి. పింక్ బౌ డిజైన్ ఉన్న ట్రెండీ టాప్, రెడ్ మినీ స్కర్ట్ కాంబినేషన్‌లో స్టైలిష్‌గా కనిపించిన దేవియాని.. డేర్ లుక్‌తో అటెన్షన్ దక్కించుకుంది. సింపుల్ మేకప్, సాఫ్ట్ కర్ల్ హెయిర్ స్టైల్‌తో ఆమె మోడరన్ ఎలిగెన్స్‌ను ప్రెజెంట్ చేసింది. చేతిపై ఉన్న టాటూ, కిల్ ద లుక్ అనే విధంగా ఇచ్చిన క్యాప్షన్‌తో ఫోటోకు మరింత హైపు వచ్చింది. ఈ లుక్‌లో దేవియాని కాన్ఫిడెన్స్ స్పష్టంగా కనిపిస్తోంది. ఆమె ఫోటోలో ఉన్న పొజ్, నయన సౌందర్యం చూసిన నెటిజన్లు 'ఫైర్', 'బోల్డ్ అండ్ బ్యూటిఫుల్', 'ఫ్యాషన్ ఐకాన్' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె షేర్ చేసిన ఈ ఫోటోకు "జస్ట్ కిల్ ఇట్" అనే క్యాప్షన్ ఉంది. ఇది ఈ లుక్‌కు ఎంత కాన్ఫిడెంట్‌గా పోజ్ ఇచ్చిందో తెలిపేలా ఉంది.అందం, అభినయం, స్టైల్.. ఈ మూడింటినీ మిక్స్ చేసిన ఈ ముద్దుగుమ్మ.. వెబ్ సిరీస్‌లతో పాటు త్వరలోనే ఫీచర్ ఫిల్మ్‌లకు కూడా ఎంట్రీ ఇవ్వబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఫొటోషూట్స్‌కు ఇచ్చే ప్రాధాన్యత, క్యాప్షన్స్‌కు లోపల ఉన్న భావోద్వేగం చూస్తే.. దేవియాని కెరీర్ మరింత డైనమిక్‌గా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ గ్లామరస్ లుక్‌తో సోషల్ మీడియాలో దుమ్మురేపుతున్న దేవియాని.. తన ఫ్యాషన్ గేమ్‌ను మళ్లీ ఒక లెవెల్‌కు తీసుకెళ్లిందనే చెప్పాలి.